

నవతి పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

RNI-APTEL/2023/88162

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్

సంపుటి -04 సంచిక - 306

పేజీలు - 08 వెల - 05/-

మంగళవారం 17-11-2026

Published From :
KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa, Anantapuram, Hyderabad



విజయవాడలో ఘనంగా అవార్డుల ప్రదానోత్సవం

పురస్కార గ్రహీతల్లో ఐదుగురు మహిళలు

- విజయవాడలో రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం
- మొత్తం తొమ్మిది మంది విశిష్ట వ్యక్తులకు పురస్కారాలు

విజయవాడ వేదికగా ప్రతిష్ఠాత్మక 'రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. రామోజీ గ్రూప్ వ్యవస్థాపకుడు దివంగత

వేడుకకు హాజరైన కేంద్ర మంత్రి అమిత్ షా, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

రామోజీరావు జయంతి ఇకపై రాష్ట్ర పండుగ

- రామోజీరావు జయంతిని అధికారిక రాష్ట్ర పండుగగా ప్రకటించిన ఏపీ ప్రభుత్వం
- రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్ సభలో పాల్గొన్న అమిత్ షా, గవర్నర్ అబ్దుల్ నజీర్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్
- తొమ్మిది రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులకు అవార్డుల ప్రదానం
- రాజధాని అమరావతి పేరును శాస్త్రీయంగా సూచించింది రామోజీరావేనన్న సీఎం



తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు, పద్మవిభూషణ్ స్వర్గీయ రామోజీరావు జయంతిని ఇకపై ప్రతి ఏటా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా 'రాష్ట్ర పండుగ'గా నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆయన తెలుగు జాతికి, రాష్ట్రానికి అందించిన నిరుపమాన సేవలను చిరస్మరణీయం చేయడానికే


రామోజీరావు సేవలను స్మరించిన పవన్

- రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- వ్యక్తిగత విజయం కంటే సమాజంలో తెచ్చే మార్పే గొప్పదని ఉద్ఘాటన
- దివంగత రామోజీరావు పట్టుదల, సమాజహిత సేవలను స్మరించుకున్న



రామోజీరావు
90వ జయంతి వేడుకలు

- వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ప్రతిభావంతులకు రామోజీరావు ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం
- ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రజాస్వామ్య నాలుగో స్తంభాన్ని కాపాడారని ప్రశంస
- మోదీ ప్రమాణ స్వీకార సమయంలో రామోజీరావుతో జరిగిన తొలి పరిచయం గుర్తుచేసుకున్న షా



మీడియా రంగంలో నైతిక విలువలతో కూడిన జర్నలిజానికి రామోజీరావు తిరుగులేని ప్రతీకగా నిలిచారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొనియాడారు. ఆయన కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని, తన జీవితకాలంలోనే సమాజానికి

ఢిల్లీలో ఘనంగా విడుదలైన సోనియా గాంధీ ఆత్మకథ
'బిలాంగింగ్:



2

హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో భారీ
అగ్నిప్రమాదం

- ప్లాట్‌ఫారాలు 5, 6 మధ్య నిలిపి ఉంచిన ఖాళీ కోచ్‌లో చెలరేగిన మంటలు
- సకాలంలో స్పందించి మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది
- కోచ్ ఖాళీగా ఉండటంతో తప్పిన పెను ప్రమాదం
- ప్రమాదానికి గల కారణాలపై దక్షిణ మధ్య రైల్వే దర్యాప్తు

2

హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో సోమవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్టేషన్‌లోని 5, 6 నంబర్ ప్లాట్‌ఫారాల మధ్య ట్రాక్‌పై నిలిపి ఉంచిన ఒక ఖాళీ రైలు బోగీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.



ఏపీలో రెండో విడత
పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- నవంబర్ 29న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు
- ఈ నెల 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ
- రెండో దశలో 4,960 సర్పంచ్, 49,224 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు
- మొత్తం మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల నిర్వహణ

ఏపీలో గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడతకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఈరోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం నవంబర్ 29న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు.




2

సీఆర్‌పీఎఫ్ పోస్టుపై దాడి కేసులో కీలక పరిణామం..
ఉగ్రవాది మృతి

- జమ్మూకశ్మీర్‌లోని కుల్గాంలో ఎన్‌కౌంటర్
- లష్కరే తోయిబా ఉగ్రవాది భట్ హతం
- మరో ఉగ్రవాది భద్రతా బలగాల ఉచ్చులో చిక్కుకున్నట్టు సమాచారం
- ఈ నెల 11న మీర్‌బజార్ సమీపంలోని సీఆర్‌పీఎఫ్ పోస్టుపై కాల్పుల్లో ముగ్గురు జవాన్లకు గాయం
- ఆ తర్వాత కిష్త్వార్‌లో ఇద్దరు ఎస్‌పీఓలు హత్య

మిగతాది 2లో





2లో

తెలంగాణ పదో
తరగతి విద్యార్థులకు ఊరట..

- ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 26 వరకు అవకాశం
- జనవరి 4 వరకు ఆలస్య రుసుముతో చెల్లింపులకు ఛాన్స్
- ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఫీజు మినహాయింపు
- ఆన్‌లైన్‌లో మాత్రమే ఫీజు చెల్లించాలని స్పష్టీకరణ


తెలంగాణలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు (ఎస్ఎస్సీ 2027) రాయబోయే విద్యార్థులకు పాఠశాల విద్యాశాఖ కీలక సమాచారం అందించింది. పరీక్ష ఫీజు చెల్లింపు గడువును పొడిగిస్తూ, సవరించిన నూతన షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఫీజు చెల్లింపు ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించింది.సవరించిన షెడ్యూల్ ప్రకారం.. ఎలాంటి ఆలస్య రుసుము

ఈ నెల 20న కోస్తాంధ్రను తాకనున్న
తీవ్ర తుపాను..

ఆర్టీజీఎస్ కేంద్రంలో అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

- బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం
- ఈ సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం
- గోదావరి, కృష్ణా, గుంటూరు సహా పలు జిల్లాలపై ప్రభావం
- ప్రభావిత ప్రాంతాలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు

ఈ నెల 20వ తేదీన కోస్తాంధ్ర తీరాన్ని తీవ్ర తుపాను తాకనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ముప్పు పొంచి ఉన్నందున క్షేత్రస్థాయిలో అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతిలోని సచివాలయంలో ఉన్న ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి ఆయన అధికారులతో తాజా పరిస్థితిపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉన్న తీవ్ర వాయుగుండం క్రమంగా బలపడుతోందని, ఇవాళ సాయంత్రానికి ఇది తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని ప్రభావంతో ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర తీర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపారు. గతంలో వచ్చిన అర్నబ్ తుపాను తరహాలోనే దీని తీవ్రత



2

కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.రానున్న తుపాను ప్రభావం ప్రధానంగా అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాలపై ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ విభాగం అంచనా వేసింది.

కరీంనగర్ సీపీ వివాదం
: పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

పోలీసులకు గొంతు నమూనాలు ఇవ్వాల్సిందేనని కోర్టు స్పష్టీకరణ

మిగతాది 2లో



అక్వాన్ తుఫాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి..

రైతులు, మత్స్యకారుల రక్షణకు పటిష్ట చర్యలు

- 23.87 లక్షల హెక్టార్ల వ్యవసాయ పంటలపై ప్రత్యేక దృష్టి
- తీరప్రాంత 10 జిల్లాల్లో 9.51 లక్షల హెక్టార్ల పంటల రక్షణకు ప్రాధాన్యం
- 16 జిల్లాల్లో 2.69 లక్షల హెక్టార్ల ఉద్యాన పంటలకు ముందస్తు రక్షణ చర్యలు
- 30,808 బోట్లలో తీరానికి చేరిన 30,635 బోట్లు.. మిగిలిన 173 బోట్లపై నిరంతర పర్యవేక్షణ
- మత్స్యకారులకు 1.08 లక్షల వాయిస్ హెచ్చరికలు.. 350 ల్యాండింగ్ కేంద్రాల్లో అప్రమత్తం
- పంట నష్టంపై 24 గంటల్లో ప్రాథమిక నివేదికలు.. రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు
- వ్యవసాయ, ఉద్యాన, మత్స్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు

అమరావతి, బ్యూరో చీఫ్ నవంబర్ 16 నంది పత్రిక: అక్వాన్ తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు, ఈదురుగాలులు సంభవించే



అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. పంటలకు నష్టం జరగకుండా, మత్స్యకారుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులు, మత్స్యకారులకు అండగా ఉంటుందని తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికీ తావివ్వొద్దని స్పష్టం చేశారు.

23.87 లక్షల హెక్టార్ల వ్యవసాయ పంటలపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో నవంబర్ 14 నాటికి 21.32 లక్షల హెక్టార్లలో ఖరీఫ్ పంటలు పొలాల్లో ఉండగా, 2.55 లక్షల హెక్టార్లలో రబీ పంటలు వేశారని మంత్రి తెలిపారు. మొత్తం 23.87 లక్షల హెక్టార్లలో పంటలు ఉన్నాయని, ఇందులో వరి 13.60 లక్షల హెక్టార్లు, కంది 4.42 లక్షల హెక్టార్లు, పత్తి 1.92 లక్షల హెక్టార్లలో సాగులో ఉన్నాయని వివరించారు. ముఖ్యంగా తీరప్రాంతంలోని 10 జిల్లాల్లో 9.51 లక్షల హెక్టార్లలో పంటలు ఉండగా, అందులో 9.16 లక్షల హెక్టార్లలో వరి పంట ఉందన్నారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలను వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందుగానే సేకరించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా కాలువలు శుభ్రం చేయాలని, భారీ వర్షాల సమయంలో ఎరువులు, పురుగుమందుల పిచికారీ నిలిపివేయాలని తెలిపారు. వర్షాలు తగ్గి నేల అనుకూలంగా మారిన తర్వాతే రబీ విత్తనాలు వేయాలని సూచించారు.

16 జిల్లాల్లో 2.69 లక్షల హెక్టార్ల ఉద్యాన పంటల రక్షణకు చర్యలు

తుఫాను ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్న 16 జిల్లాల్లో 2,69,831 హెక్టార్ల ఉద్యాన పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. ఇందులో మిరప 1,08,615 హెక్టార్లు, కొబ్బరి 98,526 హెక్టార్లు, పసుపు 24,469 హెక్టార్లతో పాటు అరటి, బొప్పాయి, కూరగాయల పంటలు ఉన్నాయని తెలిపారు. పల్నాడు, కోనసీమ, మార్కాపురం, ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అరటి, బొప్పాయి మొక్కలకు ఊతం ఏర్పాటు చేయాలని, కోతకు సిద్ధమైన పంటలను ముందుగానే మార్కెట్లకు తరలించాలని సూచించారు. నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవడంతో పాటు శాస్త్రవేత్తల సూచనలను రైతులకు చేరవేయాలని ఆదేశించారు.

సముద్రంలోని 173 బోట్లపై నిరంతర పర్యవేక్షణ

రాష్ట్రంలోని 1,053 కిలోమీటర్ల తీరప్రాంతంలో ఉన్న 12 జిల్లాల్లో మత్స్యశాఖ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు మంత్రి తెలిపారు. మొత్తం 30,808 బోట్లలో నవంబర్ 16 ఉదయం 10 గంటల నాటికి 30,635 బోట్లు సురక్షితంగా తీరానికి చేరాయని, మిగిలిన 173 బోట్లను కూడా క్షేమంగా తీరం చేర్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. కాకినాడలో 78, బాపట్లలో 38, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో చెరో 24, కృష్ణా జిల్లాలో 9 బోట్లు సముద్రంలో ఉన్నాయని వివరించారు. మత్స్యకారులకు ఇప్పటికే 1,08,250 వాయిస్ హెచ్చరికలు పంపించామని, 8,217 బోట్లను నాభిమిత్ర వ్యవస్థ ద్వారా ట్రాక్ చేస్తున్నామని చెప్పారు. తీరప్రాంతంలోని 555 మత్స్యకార గ్రామాలు, 350 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.

అక్వా రైతులు అప్రమత్తంగా ఉండాలి

తుఫాను సమయంలో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని మంత్రి సూచించారు. అక్వా రైతులు చెరువుల గట్లను బలోపేతం చేసుకోవాలని, నీటిలో ఆక్సిజన్, పీహెచ్, లవణీయత స్థాయిలను పర్యవేక్షించాలని తెలిపారు. బోట్లు, వలలు, విద్యుత్ పరికరాలను సురక్షితంగా ఉంచుకోవాలన్నారు. అన్ని హేచరీలతో పాటు 1,446 అంతర్గత మత్స్యకార సహకార సంఘాలకు ముందస్తు సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు.

పంట నష్టాల నమోదులో నిర్లక్ష్యం వద్దు

తుఫాను ప్రభావంతో ఉద్యాన పంటలకు నష్టం జరిగితే 24 గంటల్లో ప్రాథమిక నివేదికలు, వారం రోజుల్లో రైతులవారీగా పూర్తి వివరాలు అందించాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయ పంటల నష్టాలను రెవెన్యూ శాఖతో కలిసి అంచనా వేయాలని, 33 శాతానికి మించి నష్టం జరిగిన పంటలకు నిబంధనల ప్రకారం ఇన్‌పుట్ సబ్సిడీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌ల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, వ్యవసాయ పంటల పరిస్థితిపై ప్రతిరోజూ ఉదయం 11 గంటలకు, సాయంత్రం 5 గంటలకు వాట్సాప్×మీ యాప్‌లో నివేదికలు నమోదు చేయాలని తెలిపారు. రైతులకు 155251 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా అవసరమైన సూచనలు అందించాలన్నారు. రైతులు పండించిన పంటలను, మత్స్యకారుల ప్రాణాలను, జీవనోపాధిని కాపాడటమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, విపత్తు సమయంలో అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

సీఆర్‌పీఎఫ్ పోస్టుపై దాడి కేసులో కీలక పరిణామం.. ఉగ్రవాది మృతి

జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో లష్కరే తోయిబాకు చెందిన ఓ ఉగ్రవాది హతమయ్యాడు. మరో ఉగ్రవాది భద్రతా బలగాల ఉచ్చులో చిక్కుకున్నట్లు పోలీసులు సోమవారం వెల్లడించారు. హతమైన ఉగ్రవాది భట్ స్థానికుడని, పాకిస్థాన్ ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్నట్లు అనుమానిస్తున్నారు. ఈ నెల 11న కుల్గాంలోని మీర్‌బజార్ సమీపంలో ఉన్న సీఆర్‌పీఎఫ్ పోస్టుపై ఇద్దరు భారీగా ఆయుధాలు కలిగిన ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ముగ్గురు జవాన్లు గాయపడగా.. ఒకరి పరిస్థితి విషమంగా మారింది. అనంతరం ఉగ్రవాదులు అటవీ ప్రాంతంలోకి పారిపోయారు. అప్పటి నుంచి వారిని పట్టుకునేందుకు భద్రతా బలగాలు గాలింపు చేపట్టాయి.

హతమైన భట్ ఈ ఏడాది జరిగిన పలు ఉగ్రదాడుల్లోనూ నిందితుడిగా ఉన్నట్లు సమాచారం. జులై 22న అనంతనాగ్‌లోని లాల్‌చౌక్ ప్రాంతంలో పోలీసు కానిస్టేబుల్ హత్య, జులై 31న కుల్గాంలో వలస కార్మికుల హత్య ఘటనల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలున్నాయి. పాకిస్థాన్ ఉగ్రవాదులకు స్థానికంగా ఆశ్రయాలు కల్పించే నెట్‌వర్క్ సాయంతో దక్షిణ కశ్మీర్‌లో సంచరిస్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. కుల్గాం దాడి జరిగిన 24 గంటల్లోపే కిష్త్వార్‌లో ఇద్దరు ప్రత్యేక పోలీసు అధికారులు (ఎస్‌పీఓలు) బాబీ చంద్, యశ్‌పాల్ కుమార్ హత్యకు గురయ్యారు.

రామోజీరావు జయంతి ఇకపై రాష్ట్ర పండుగ

'రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు ఈ మేరకు ప్రకటన చేశారు. విజయవాడలోని బీఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకాగా.. ఏపీ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, కె. రామ్మోహన్ నాయుడు, రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జర్నలిజం, కళలు-సంస్కృతి, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, మహిళా సాధికారత, సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక సేవ, యూత్ ఐకాన్, విద్య-వైద్యం రంగాల్లో విశేష సేవలు అందించిన 9 మంది ప్రముఖులకు రామోజీ ఎక్సలెన్స్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు, రామోజీ గ్రూప్ సీఎండీ కిరణ్‌కు, వారి కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ రామోజీరావుతో తనకు 1980 నుంచి దాదాపు 45 ఏళ్లకు పైగా ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "నేను తొలిసారి ముఖ్యమంత్రి అయిన సమయంలో రామోజీరావు గారు నాతో ఒక స్పష్టమైన మాట చెప్పారు. 'నేను ప్రభుత్వంలో మీ నుంచి నా కోసం గానీ, నా మనుషుల కోసం గానీ ఏ పనీ అడగను. అలాగే మీరూ కూడా మా సంస్థ విషయంలో ఇది రాయాలనో, రాయకూడదనో, ఎవరినైనా బదిలీ చేయాలనో అడగొద్దు. మీరు ప్రజలకు మంచి చేస్తే 24 గంటలూ మీకు మద్దతుగా నిలుస్తా.. అదే తప్పు చేస్తే మాత్రం చాకిరేవు తప్పదు' అని నిర్మొహమాటంగా చెప్పారు. విలువలకు కట్టుబడి పనిచేయడం ఆయనకే సాధ్యమైంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.

ఈనాడు వార్తాపత్రిక విశ్వసనీయత గురించి ప్రస్తావిస్తూ.. రాత్రి 9 గంటలకు టీవీలలో ఎన్ని వార్తలు చూసినా, ఉదయం ఈనాడు పత్రిక చూసి వార్తను నిర్ధారించుకునే స్థాయి క్రెడిబిలిటీని రామోజీరావు సాధించారని సీఎం కొనియాడారు. "ఆధారాలు (డాక్యుమెంటరీ ఎవిడెన్స్) ఉంటే తనపై వార్త వచ్చినా కూడా ప్రచురించాలని జర్నలిస్టులకు పూర్తి స్వేచ్ఛనిచ్చిన మహోన్నత వ్యక్తి ఆయన. సాధారణ వ్యక్తులను ఎంచుకుని అసాధారణ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన శిల్పి రామోజీరావు" అని ప్రశంసించారు.

ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా 'అమరావతి' పేరు వెనుక రామోజీరావు చేసిన పరిశోధన ఎంతో ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. శాస్త్రీయంగా, చారిత్రకంగా ఎందుకు అమరావతి పేరు పెట్టాలో పూర్తి అధ్యయనం చేసి తనకు సూచించారని, ఆ పేరును యావత్ ప్రజానీకం నూటికి నూరు శాతం ఆమోదించిందని తెలిపారు. అమరావతి నిర్మాణానికి రామోజీ గ్రూప్ తరఫున రూ.10 కోట్ల విరాళం అందించారని, కరోనా సమయంలోనూ రెండు తెలుగు రాష్ట్రాలకు చెరో రూ.10 కోట్లు ఇచ్చారని గుర్తుచేశారు. లాతూర్ భూకంపం, సునామీ, హుద్‌హుద్ వంటి ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలవడమే కాకుండా, ప్రజల నుంచి సేకరించిన ప్రతి పైసాకు పూర్తిస్థాయిలో లెక్కలు చూపించిన నైతికత రామోజీ గ్రూప్‌దని కొనియాడారు.

జీవిత చరమాంకంలో 86 ఏళ్ల వయసులో అనారోగ్యంతో మంచానికే పరిమితమైన సమయంలోనూ రాజకీయ కుట్రలతో రామోజీరావును ఇబ్బందులకు గురిచేశారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. మంచంపై ఉన్న వీడియోలను బయటకు విడుదల చేసి మానసికంగా దెబ్బతీయాలని చూసినా ఆయన ఏనాడూ తలవంచలేదని, సిద్ధాంతం కోసం రాజీలేని పోరాటం చేశారని అన్నారు. రామోజీరావు తెలుగు జాతికి దక్కిన ఒక గొప్ప ఆస్తి అని, ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. రామోజీరావు తమ కుటుంబానికి ఇచ్చింది కేవలం ఆస్తులు మాత్రమే కాదని, సమాజ హితం కోసం నిలబడే ఒక గొప్ప బాధ్యతను ఇచ్చారని, ఆ విలువలను ఎప్పటికీ ముందుకు తీసుకెళ్లాలని రామోజీ కుటుంబ సభ్యులకు చంద్రబాబు ఆకాంక్షించారు.

రామోజీరావు 90వ జయంతి వేడుకలు

జర్నలిజానికి రామోజీరావు తిరుగులేని ప్రతీకగా నిలిచారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొనియాడారు. ఆయన కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని, తన జీవితకాలంలోనే సమాజానికి మార్గదర్శనం చేసే ఒక మహోన్నత వ్యవస్థగా ఎదిగారని ప్రశంసించారు. రామోజీ గ్రూప్ వ్యవస్థాపకులు రామోజీరావు 90వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విశిష్ట కార్యక్రమంలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రతిభావంతులకు 'రామోజీరావు ఎక్సలెన్స్ అవార్డుల'ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రామోజీ గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ కిరణ్ తదితరులు హాజరయ్యారు. సభనుద్దేశించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ.. తొలుత తాను గొప్పదైన తెలుగు భాషలో మాట్లాడలేకపోతున్నందుకు సభికులకు క్షమాపణలు తెలిపారు. అనంతరం రామోజీరావుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ప్రమాణస్వీకారం చేసిన సమయంలో తీవ్ర రద్దీ వల్ల తన వాహనం ముందుకుపోలేకపోయిందని.. ఆ సమయంలో చంద్రబాబు, రామోజీరావు కలసి తనను వారి కారులో ఎక్కించుకుని గుజరాత్ భవన్‌కు చేర్చారని, ఆ విధంగా రామోజీరావుతో తొలి పరిచయం ఏర్పడిందని వివరించారు. ఆ తర్వాత బీజేపీ అధ్యక్షుడిగా, కేంద్ర హోంమంత్రిగా నాలుగు సార్లు రామోజీ ఫిల్మ్ సిటీలో ఆయన్ను కలిసే అవకాశం లభించిందని తెలిపారు.

ఏపీలో రెండో విడత పంచాయతీ ఎన్నికల

నోటిఫికేషన్ విడుదల

నవంబర్ 21న ఉదయం 8 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన ఉంటుంది. తిరస్కరణకు గురైన అభ్యర్థులు 22వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అప్పీల్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ అప్పీళ్లపై 23న విచారణ జరిపి తుది నిర్ణయం తీసుకుంటారు. నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 24 మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు విధించారు. అదే రోజు అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. నవంబర్ 29న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలను వెల్లడిస్తారు. గెలిచిన అభ్యర్థులతో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తారు. ఏవైనా కారణాలతో పోలింగ్ నిలిచిపోతే, అవసరమైన చోట నవంబర్ 30న రీ-పోలింగ్ జరుపుతారు. రెండో విడతలో భాగంగా రాష్ట్రంలో 4,960 సర్పంచ్ పదవులకు, 49,224 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తొలి విడత పోలింగ్ నవంబర్ 26న, మూడో విడత డిసెంబర్ 2న జరగనుంది. ఈ మూడు దశల్లో కలిపి మొత్తం 13,167 సర్పంచ్, 1.32 లక్షలకు పైగా వార్డు సభ్యుల స్థానాలను భర్తీ చేయనున్నారు.

ఈ నెల 20న కోస్తాంధ్రను తాకనున్న తీవ్ర తుపాను..

పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాలపై ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ విభాగం అంచనా వేసింది. తుపాను కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు అంచనా వేయాలని సీఎం సూచించారు. గతంలో కేంద్ర బృందం చేసిన సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని, వాటిని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. తీవ్ర ప్రభావం ఉండే అవకాశమున్న ప్రాంతాలకు ముందస్తుగానే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను తరలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తుపాను కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా, యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించేలా సిబ్బందిని, యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అదే సమయంలో భారీ వర్షాల వల్ల వచ్చే వరద నీటిని సమర్థవంతంగా రిజర్వాయర్లకు మళ్లించేలా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు ఊరట..

సవరించిన షెడ్యూల్ ప్రకారం.. ఎలాంటి ఆలస్య రుసుము (లేట్ ఫీజు) లేకుండా నవంబర్ 26 వరకు పరీక్ష ఫీజును చెల్లించవచ్చు. ఆ గడువు ముగిసిన తర్వాత రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబర్ 8 వరకు అవకాశం కల్పించారు. రూ.200 అపరాధ రుసుముతో డిసెంబర్ 10 నుంచి డిసెంబర్ 21 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 23 నుంచి జనవరి 4 వరకు ఫీజు చెల్లించేందుకు వెసులుబాటు కల్పించారు.

ఫీజుల వివరాలను పరిశీలిస్తే.. రెగ్యులర్ విద్యార్థులు మూడు లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులు రాసేందుకు రూ.125 ఫీజుగా నిర్ణయించారు. మూడు సబ్జెక్టుల వరకు మాత్రమే రాసేవారు రూ.110 చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ కోర్సు విద్యార్థులు రెగ్యులర్ ఫీజుకు అదనంగా మరో రూ.60 చెల్లించాలి. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులకు పరీక్ష ఫీజు నుంచి పూర్తి మినహాయింపు ఇచ్చారు. పరీక్ష ఫీజు చెల్లింపు విధానంపై విద్యాశాఖ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఫీజు మొత్తాన్ని అధికారిక వెబ్‌సైట్ ఎంవీ.వశ్రీఅస్త్రుఱు.స్త్రశీజ.అఅ ద్వారా కేవలం ఆన్‌లైన్ పద్ధతిలోనే పాఠశాల లాగిన్ ఉపయోగించి చెల్లించాల్సి ఉంటుంది. మాన్యువల్ ఐఎఫ్ఎంఎస్ (×ఖీమీ) చలాన్లు లేదా బ్యాంకుల ద్వారా నేరుగా తీసే ఫిజికల్ చలాన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబోమని స్పష్టం చేసింది. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వివరాలను పరిశీలించి, నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు సూచించారు.

హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం

మధ్య ట్రాక్‌పై నిలిపి ఉంచిన ఒక ఖాళీ రైలు బోగీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అయితే ప్రమాదం జరిగిన సమయంలో ఆ బోగీలో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ముప్పు తప్పింది. సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో రైలు బోగీ నుంచి దట్టమైన పొగలు, మంటలు ఎగసిపడటాన్ని గుర్తించిన స్టేషన్ సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. ఆలస్యం చేయకుండా 6:35 గంటలకు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజిన్లు, సిబ్బంది తీవ్రంగా శ్రమించి సాయంత్రం 7:15 గంటల కల్లా మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. సకాలంలో మంటలను ఆర్పడంతో అవి పక్కనే ఉన్న ఇతర కోచ్‌లకు గానీ, ప్లాట్‌ఫారానికి గానీ వ్యాపించలేదు. ఈ ఘటనపై దక్షిణ మధ్య రైల్వే (రాజ=) అధికారికంగా స్పందించింది. మంటలు చెలరేగిన బోగీ పూర్తిగా ఖాళీగా ఉందని, ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని, ప్రాణనష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. అయితే రైలు బోగీలో మంటలు చెలరేగడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టినట్లు రైల్వే శాఖ వెల్లడించింది. ప్రమాద తీవ్రత సకాలంలో తగ్గడంతో స్టేషన్ అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

విజయవాడలో ఘనంగా అవార్డుల ప్రదానోత్సవం

ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. రామోజీ గ్రూప్ వ్యవస్థాపకుడు దివంగత రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన ఈ పురస్కారాలను వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన తొమ్మిది మంది ప్రముఖులకు అందజేశారు. ఈ ఏడాది అవార్డులు పొందిన వారిలో ఐదుగురు మహిళలు ఉండటం విశేషం. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రామోజీ గ్రూప్ సీఎండీ సి.హెచ్. కిరణ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సమాజ నిర్మాణంలో నిస్వార్థంగా సేవలందిస్తున్న వ్యక్తులను గుర్తించి సత్కరించడం అభినందనీయమని ప్రముఖులు కొనియాడారు. రామోజీ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీతలు: 1. కళలు, సాంస్కృతిక రంగం: వైకోం విజయలక్ష్మి 2. గ్రామీణాభివృద్ధి: పొదిలి రాజశేఖరరాజు 3. మహిళా సాధికారత: డాక్టర్ వి.రుక్మిణీరావు 4. జర్నలిజం: ఎం.సుచిత్ర 5. సైన్స్ అండ్ టెక్నాలజీ: డా.అర్జున్ అరుణాచలం 6. వైద్య-ఆరోగ్య పరిరక్షణ: డాక్టర్ జెమ్మా జె.ఎడాసెరీ 7. సామాజిక సేవ: దేవేంద్ర కుమార్ గుప్తా 8. విద్యా రంగం: మైత్రేయి జిచ్‌కర్ 9. యూత్ ఐకాన్: డా.గణేశ్ బరయ్యా సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తూ, తమ రంగాల్లో విశేష సేవలందించిన ఈ ప్రముఖులను అవార్డులతో ఘనంగా సత్కరించారు. రామోజీరావు ఆశయాలకు అనుగుణంగా సమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తులను ప్రోత్సహించడమే ఈ పురస్కారాల ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. పురస్కారాలు అందుకున్న విజేతలను సభలోని ప్రముఖులు, ఆహూతులు మనస్ఫూర్తిగా అభినందించారు.

బి కోడూరు గ్రామ సర్పంచ్ పదవికి సై అంటున్న "భరతం"



బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 16: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామంలో సర్పంచి పదవికి పోటీ చేసేందుకు తాను సిద్ధం అంటూ భరతం వెంకటరామయ్య ప్రకటించారు. రిజర్వేషన్లలో బి కోడూరు గ్రామపంచాయతీ జనరల్ కు కేటాయించారు. ఈ నేపథ్యంలో వెంకట్రామయ్య సర్పంచి గా పోటీ చేసేందుకు ఉత్సాహం కనబరుస్తున్నారు. వెంకటరామయ్య గతంలో బి కోడూరు గ్రామపంచాయతీ సర్పంచిగా పలుమార్లు పనిచేశారు. 2001వ సంవత్సరంలో గ్రామ పంచాయతీకి ఉప సర్పంచ్ గా పోటీ చేశారు. 2006లో సర్పంచ్ గా పోటీ చేసి 150 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. తిరిగి 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికలలో 376 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2021లో సర్పంచ్ గా పోటీ చేసి 275 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. గ్రామ సర్పంచిగా పలుమార్లు పనిచేసే గ్రామాభివృద్ధి విషయంలో వెంకట్రామయ్య పాలుపంచుకున్నారు. తిరిగి ప్రస్తుతం జరగబోయే ఎన్నికలలో సర్పంచి పదవికి పోటీ చేసేందుకు సంసిద్ధులవుతున్నారు. ఈ మేరకు గ్రామంలో తనకు సంబంధించిన శ్రేయోభిలాషులు, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో వారం రోజులుగా సమాలోచనలు జరుపుతున్నారు.

శ్రీ హరిహర అయ్యప్ప స్వామి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన రెడ్యం సోదరులు.




ఖాజీపేట (నంది పత్రిక) నవంబర్ 16 కమలాపురం నియోజకవర్గం, వల్లూరు మండలం, గోటూరు గ్రామంలో శ్రీహరి హర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట కార్తకమాస తొలి సోమవారం శుభవేళ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి ఎస్ఈసి సభ్యుడు రాజోలి వీరారెడ్డి, వైఎస్ఆర్సిపి నేత , కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనశేతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు కడప సుబ్బరాయుడు,కడప గురుప్రసాద్, బత్తల సుబ్బ రాయుడు,రెడ్యం నాగేశ్వరరెడ్డి,ఎద్దులయ్య గారి సాయి కుమార్ రెడ్డి, చల్లా వెంకట సుబ్బా రెడ్డి, మునెల్లి, సుబ్బరాయుడు, మునెల్లి చిన్న పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి శ్రేణులు పాల్గొన్నారు.

శ్రీ నాధనాదేశ్వరస్వామి అన్నధాన సత్రం ప్రారంభోత్సవంలో రెడ్యం సోదరులు.



ఖాజీపేట (నంది పత్రిక)నవంబర్ 16 ఖాజీపేట మండలం, శ్రీనాథ నాదేశ్వర కోనలోని శ్రీనాథ నాదేశ్వర స్వామి సన్నిదిలో కార్తీక తొలి సోమవారం శుభవేళ శ్రీనాధ నాదేశ్వర స్వామి అన్నధాన సత్రాన్ని ప్రారంభించారు. నిర్వాకుల ఆహ్వానం మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి , వైఎస్ఆర్సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు పాల్గొని, పూజలు నిర్వహించారు. అన్న ధానం సత్రం నిత్య అన్నదాన సత్రంగా ఎదగాలని ఆకాంక్షించారు.విశాలంగా చూడముచ్చటగా అన్నాధాన సత్రాన్ని నిర్మించినందుకు నిర్వాహకులను రెడ్యం సోదరులు అభినందించారు.


కొండపై బినామీ పేర్లతో క్యూఆర్ కోడ్లు.. భక్తుల నుంచి డబ్బుల వసూళ్లు!



ఖాజీపేట, (నంది పత్రిక) నవంబర్ 16 వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ నాగనాధేశ్వర కోన కొండపై దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ చైర్మన్ పనితీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత పది రోజులుగా కొండపై జరుగుతున్న అక్రమ వసూళ్లకు సంబంధించి పలు వార్తా కథనాలు వెలువడుతున్నప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయానికి సంబంధించిన విరాళాలు, ఇతర చెల్లింపులు దేవుని పేరుతో ఉన్న అధికారిక బ్యాంకు ఖాతాకు జమ కావాల్సి ఉండగా, వ్యక్తిగత ఖాతాలకు అనుసంధానించిన క్యూఆర్ కోడ్ల ద్వారా ఫోన్‌పే, గూగుల్‌పేలో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు మరోసారి తెరపైకి వచ్చాయి. తాజాగా కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా కొండపై ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్లను స్కాన్ చేసి డబ్బులు పంపిన కొందరు భక్తులకు 'లక్ష్మీదేవి' వంటి వ్యక్తిగత పేర్లు కనిపించడంతో వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దేవుని పేరుతో కాకుండా వ్యక్తిగత పేర్లతో ఉన్న ఖాతాలకు భక్తులు సమర్పించే కానుకలు ఎలా జమ అవుతున్నాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి, వ్యక్తిగత ఖాతాలకు అనుసంధానించిన క్యూఆర్ కోడ్ల ద్వారా వసూళ్లను నిలిపివేయాలని కోరుతున్నారు. ఆలయానికి సంబంధించిన అన్ని విరాళాలు దేవుని పేరుతో ఉన్న అధికారిక బ్యాంకు ఖాతాలోనే జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

ముస్లిం హక్కుల పోరాట సమితి'

కర్నూలు జిల్లా అధ్యక్షులు బొందిమడుగుల మహబూబ్ బాషా



కర్నూల్ సిటీ నందిపత్రిక కర్నూలు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ముస్లిం మైనారిటీ సోదర,సోదరీమణులందరూ రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్థానిక రిజర్వేషన్ల ఆధారంగా క్రియాశీలకంగా పాల్గొని,పెద్ద సంఖ్యలో అభ్యర్థులుగా పోటీ చేయాలని ముస్లిం హక్కుల పోరాట సమితి కర్నూలు జిల్లా అధ్యక్షులు బొందిమడుగుల మహబూబ్ భాష విజ్ఞప్తి చేశారు.పార్టీల కతీతంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లింల రాజకీయ ప్రాతినిధ్యం పెరిగినప్పుడే గ్రామాల అభివృద్ధిలో మరియు సంక్షేమ పథకాల అమలులో మైనారిటీలకు తగిన న్యాయం జరుగుతుందని సమితి అభిప్రాయపడుతోంది. కేవలం ఓటర్లుగానే మిగిలిపోకుండా,నాయకత్వ స్థానాల్లోకి రావడం ద్వారా మన హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఆయన అభిప్రాయపడ్డారు. కర్నూలు జిల్లాలోని అన్ని మండలాలు మరియు గ్రామ పంచాయతీలలో సర్పంచ్ మరియు వార్డు సభ్యుల స్థానాలకు అర్హులైన విద్యావంతులు,యువత,మరియు సామాజిక స్పృహ కలిగిన ముస్లింలు ముందుకు వచ్చి పోటీ చేయాలన్నారు.. స్థానికంగా ఉన్న ఇతర సామాజిక వర్గాల మద్దతును కూడగట్టుకుంటూ,గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఎన్నికల బరిలో నిలవాలన్నారు.ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులకు ముస్లిం హక్కుల పోరాట సమితి తరపున పూర్తి స్థాయి నైతిక మద్దతు మరియు తగిన మార్గదర్శకత్వం అందించబడుతుంది అని హామీ ఇచ్చారు.ఎన్నికల నియమావళిని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల అధికారుల,పోలీస్ శాఖ వారి సూచనల ప్రకారం వ్యవహరించుకోవాలన్నారుకావున,జిల్లా వ్యాప్తంగా ఉన్న మైనారిటీ నాయకులు, యువజన సంఘాలు మరియు మేధావులు ఈ దిశగా చొరవ తీసుకుని,పంచాయతీ ఎన్నికల్లో ముస్లింల భాగస్వామ్యాన్ని విజయవంతం చేయాలని ముస్లిం హక్కుల పోరాట సమితి తరపున కోరుతున్నాము.

89 ఏళ్లయినా అమలుకు నోచుకోని శ్రీబాగ్ ఒప్పందం!

☛"సాధించుకున్న ప్రాజెక్టులకు పంట కాలువల నిర్మాణం లేదు.. ఏర్పాటు చేసిన కార్యాలయాలకు సీమలో స్థిరత్వం లేదు!"

☛ప్రభుత్వాలు మారినా.. రాయలసీమ దుస్థితి మారడం లేదు!

☛ రాయలసీమ సాగునీటి సాధన సమితి

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 16 (నంది పత్రిక



) 1937 నవంబర్ 16న కోస్తాంధ్ర, రాయలసీమ నాయకుల మధ్య కుదిరిన చారిత్రాత్మక శ్రీబాగ్ ఒప్పందానికి నేటితో 89 ఏళ్లు పూర్తయ్యాయి. ప్రాంతీయ సమతుల్యత, సమాన అభివృద్ధి, సాగునీటి వనరుల న్యాయమైన వినియోగం లక్ష్యంగా కుదిరిన ఈ ఒప్పందంలోని కీలక హామీలు తొమ్మిది దశాబ్దాలు గడిచినా పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోకపోవడం విచారకరమని రాయలసీమ సాగునీటి సాధన సమితి పేర్కొంది.

శ్రీబాగ్ ఒప్పంద దినోత్సవ సందర్భంగా సోమవారం నంద్యాల జిల్లా మహానంది దివ్యక్షేత్రంలో సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో "రాయలసీమ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఆంధ్రాబ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శివనాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సభలో వక్తలు మాట్లాడుతూ.. రాయలసీమ, నెల్లూరు ప్రాంతాలను కోస్తాంధ్రతో సమాన అభివృద్ధి స్థాయికి తీసుకురావడానికి సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని, కృష్ణా, తుంగభద్ర, పెన్నా నదీజలాల వినియోగంలో ఈ ప్రాంతాల అవసరాలకు న్యాయమైన ప్రాధాన్యత కల్పించాలని శ్రీబాగ్ ఒప్పందం స్పష్టం చేసిందని గుర్తుచేశారు. అదేవిధంగా పాలన, అభివృద్ధికరణలో భాగంగా రాజధాని లేదా హైకోర్టును రాయలసీమలో ఏర్పాటు చేయాలని శ్రీబాగ్ ఒప్పందం స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే 89 ఏళ్లు గడిచినా ఈ హామీలు ఆచరణకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో రాష్ట్ర విభజన జరిగిన అనంతరం కూడా రాయలసీమకు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలుకాలేదని విమర్శించారు. వికేంద్రీకరణ ద్వారా ఈ ప్రాంతానికి లభించాల్సిన రాజధాని, హైకోర్టు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల అవకాశాలను నిర్వీర్యం చేయడమే కాకుండా, ఇప్పటికే ఏర్పాటు చేసిన కార్యాలయాలను సైతం అమరావతికి తరలించే ప్రక్రియ కొనసాగుతుండటం రాయలసీమ పట్ల వివక్షకు పరాకాష్ట అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగు గంగ, కేసీ కెనాల్ వంటి సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయడంతో పాటు, ఇప్పటికే సాధించుకున్న ప్రాజెక్టుల ద్వారా చివరి ఆయకట్టుకు నీరందించే ప్రధాన కాలువలు, పంపిణీ వ్యవస్థలు, పంట కాలువల నిర్మాణంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని డిమాండ్ చేశారు. రాయలసీమ వ్యవసాయానికి జీవనాధారమైన శ్రీశైలం జలాశయంలో బచావత్ ట్రిబ్యునల్ నిర్దేశించిన 854 అడుగుల కనీస నీటిమట్టాన్ని కాపాడేలా సమర్థవంతమైన నీటి నిర్వహణ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

ప్రస్తుత ప్రభుత్వం ప్రకటిస్తున్న భారీ పెట్టుబడులు, అదనపు నీటి లభ్యత హామీలు కార్యరూపం దాల్చాలంటే ప్రాజెక్టుల వారీగా నిధుల కేటాయింపులు, పనుల పురోగతి, పూర్తిచేసే గడువులు, వాస్తవంగా సాగునీరు అందే ఆయకట్టు వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా, 2014 రాష్ట్ర విభజన అనంతరం రాయలసీమలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాలను అమరావతికి తరలించే చర్యలను తక్షణమే నిలిపివేయాలని, ఇప్పటికే తరలించిన కార్యాలయాలను తిరిగి రాయలసీమలోనే ఏర్పాటు చేసి యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పాలన, అభివృద్ధి వికేంద్రీకరణలో రాయలసీమకు సముచిత ప్రాధాన్యత కల్పించడంతో పాటు, సాగునీరు, పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి, విద్య, వైద్య రంగాల్లో ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక అమలు చేసి ప్రాంతీయ అసమానతలను తొలగించాలని కోరారు.

శ్రీబాగ్ ఒప్పందం కేవలం చారిత్రక పత్రంగా మిగిలిపోకూడదని, దాని స్ఫూర్తితో రాయలసీమకు న్యాయమైన సాగునీటి హక్కులు, అన్ని రంగాల్లో సమాన అభివృద్ధి అవకాశాలు కల్పించాలని వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయాలకు





అతీతంగా రాయలసీమ ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజాసంఘాలు ఐక్యంగా ప్రాంత హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రాయలసీమకు కావాల్సింది సానుభూతి కాదు -- న్యాయమైన వాటా! ప్రకటనలు కాదు -- ఆచరణ! హామీలు కాదు -- హక్కుల అమలు! అని సభ ముక్తకంఠంతో డిమాండ్ చేసింది.

ఈ కార్యక్రమంలో ఏరువ రామచంద్రారెడ్డి, రాష్ట్ర ఆదర్శ రైతు సంపంగి వెంకటరమణ, ప్రొఫెసర్ నారపురెడ్డి, ప్రొఫెసర్ శివరామిరెడ్డి, నేపథ్య గాయకులు నారాయణగౌడ్, శివరామిరెడ్డి, కొమ్మా శ్రీహరి, యాగంటి బసవేశ్వర రైతుసంఘం నాయకులు ఎం.సి. కొండారెడ్డి, పట్నం రాముడు, కృష్ణమోహన్ రెడ్డి, గోస్పాడు మండల రైతు సంఘం నాయకులు బెక్కం చంద్రశేఖర్ రెడ్డి, చిన్న రామకృష్ణ, సుబ్బారెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, శిరిగిరి నాగేశ్వరరెడ్డి, సామాజిక కార్యకర్త రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయం

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో హెచ్ఎం మాలిక్ ఖాన్

వెలుగోడు, నవంబర్ 16(నందిపత్రిక):



సమాజంలో విద్యా, విజ్ఞాన వికాసానికి గ్రంథాలయ ఉద్యమకారులు చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలిక్ ఖాన్ కొనియాడారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం వెలుగోడు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారులను ఘనంగా స్మరించుకున్నారు.?గ్రంథాలయ అధికారిణి ఎన్.వి. సుమలత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా గాడిచర్ల హరిసర్వోత్తమరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాలిక్ ఖాన్ మాట్లాడుతూ.. గ్రామగ్రామాన గ్రంథాలయాలను నెలకొల్పి ప్రజల్లో పఠనాసక్తిని పెంపొందించడానికి ఉద్యమకారులు ఎంతో కృషి చేశారన్నారు. గ్రంథాలయాలు విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి, వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, స్థానికులు పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ బరిలో

"భానుముక్కల ధనలక్ష్మి..!"



ఆ మహిళ కౌన్సిలర్ కు వైస్ చైర్మన్ పదవి ఇస్తే ఎలా ఉంటుందని ఆలోచించిన టీడీపీ అధిష్టానం...

టీడీపీ నమ్ముకొని ఉంటున్న 40 ఏండ్ల అనుభవం... ఆ కుటుంబానిది..

ఆ కుటుంబానికి మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తో పాటు రాష్ట్ర స్థాయి నాయకుల ఆశీస్సులు ఫుల్...

నూనెపల్లె లో కొన్ని ఏండ్లు గా టీడీపీ కార్యకర్తలకు అండగా నిలిచిన ఏకైక కుటుంబం వారిది

☛కుల సమీకరణాలలో.. యాదవులకు న్యాయం చేయాలంటే... ఆ మహిళ కౌన్సిలర్ కు వైస్ చైర్మన్ ఇస్తేనే మంచిది అంటున్న రాజకీయ నిపుణులు..

☛వైస్ చైర్మన్ బరిలో వున్నా ఆ మహిళ కౌన్సిలర్ పై నంది పత్రికలో .. స్పెషల్ స్టోరీ...

నంద్యాల బ్యూరో, నవంబర్16(నంది పత్రిక):-

నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి ఎంతో చరిత్ర కలదు. ఈ పదవిని తొలి అడుగుగా స్వీకరించి ఎందరో రాజకీయంగా ఎదిగిన వ్యక్తులు చాలా మంది వున్నారు. అంతటి ఘన చరిత్ర కలిగిన ఈ నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి నేడు అనేకమంది పోటీపడుతుండడం విశేషం. పోటీపడుతున్న కౌన్సిలర్లలో కొందరు కౌన్సిలర్ల పేర్లను అధిష్టానం క్షుణంగా పరిశీలిస్తున్నట్టు సమాచారం. ముఖ్యంగా పట్టణంలో ఓటు బ్యాంకింగ్ అధికంగా ఉన్న కుల సమీకరణాలను కూడా పరిగలోనికి తీసుకొని వైస్ చైర్మన్ ను ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తుంది. వైస్ చైర్మన్ ఎంపిక ప్రక్రియలో అన్యూహంగా ప్రస్తుతం 26 వార్డు కౌన్సిలర్ భానుముక్కల ధనలక్ష్మి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

ఎవ్వరు ఈ భానుముక్కల ధనలక్ష్మి....!

నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేసులోకి ఎన్నో పరిణామాలు అనంతరం అనూహ్యంగా వచ్చిన ఈ భానుముక్కల ధనలక్ష్మి 26 వార్డు(నూనెపల్లె) నుంచి టిడిపి పార్టీ తరపున పోటీ చేసి అత్యధిక మెజార్టీతో(536 ఓట్లతో) గెలవడం జరిగింది. గత 40 ఏళ్లుగా నూనెపల్లె ప్రాంతంలో టిడిపి పార్టీకి సేవలందిస్తున్న భానుముక్కల వెంకటేశ్వర్లు మరియు భానుముక్కల వెంకటలక్ష్మి ల కోడలు తో పాటు తిరుమలేశు భార్యగా మరి ముఖ్యంగా నూనెపల్లి మాజీ కౌన్సిలర్(1996-2001) భానుముక్కల శేషమ్మ గారి మనవరాలు కావడంతో నూనెపల్లె ప్రాంత వాసులకు ఈమె సుపరిచితురాలలు. అదేవిధంగా మంచి విద్యావంతురాలు కావడం తో పాటు యాదవ కులానికి చెందిన మహిళ కావడం ఈమెకు కలిసి వచ్చినట్లు తెలుస్తుంది. వీటిలో భాగంగా టిడిపి అధిష్టానం కుల సమీకరణలు, మహిళ కోట కింద ఈ భానుముక్కల ధనలక్ష్మి పేరును వైస్ చైర్మన్ గా ఎంపిక చేసేందుకు సంసిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈమెకు వైస్ చైర్మన్ పదవి కేటాయిస్తే మున్సిపల్ పరిధిలోని యాదవ్ కులానికి చెందిన ఓటు బ్యాంకింగ్ చెక్కుచెదరకుండా ఉంటుందనే అభిప్రాయం టీడీపీ అధిష్టానం దృష్టిలో పడినట్లు సమాచారం.

వీర విజేత గా ... భానుముక్కల ధనలక్ష్మి ..

నంద్యాల మున్సిపల్ పరిధిలో మొన్న జరిగిన ఎన్నికల్లో వైసీపీ హవా జోరుకు 27 వార్డులు వైఎస్ఆర్సిపి పార్టీ కైవాసం చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. వీటిలో ఎన్జీవోస్ కాలనీ, ఏకలవ్య నగర్, లలిత నగర్, పొన్నాపురం కాలనీ, నూనెపల్లె అరుంధతి నగర్, నూనెపల్లె - ఆర్ఎస్ రోడ్డు తదితర 10 వార్డులలో వైఎస్ఆర్సిపి జెండా ఎగిరి వేసినప్పటికీ, అదే వార్డు నెంబర్ వరుసలో ఉన్న 26 వార్డులో మాత్రం టిడిపి జెండా ఎగరేయడం నూనెపల్లి ప్రాంత ప్రజలకు ఆశ్చర్యం రేకెత్తించడంతోపాటు భానుముక్కల కుటుంబంపై నూనెపల్లె ప్రజలకు ఎంత అభిమానం ఉందో ఆమె గెలుపు తో





తెలిసిపోయింది. ఈ వార్డు నుంచి టిడిపి అభ్యర్థిగా గెలుపొందిన భానుముక్కల ధనలక్ష్మి ని వీర విజేతగా నూనెపల్లె ప్రజలతోపాటు నంద్యాల పట్టణ ప్రజలు పిలుస్తుండడంతో వీర విజేత మహిళా కౌన్సిలర్ గా భానుముక్కల ధనలక్ష్మి పేరు నిలిచిపోయింది.

టీడీపీ పార్టీ కి, ఎన్ఎండి కుటుంబానికి వీర విధేయులు

నూనెపల్లె ప్రాంతానికి చెందిన ఈ భానుముక్కల కుటుంబం గత కొన్ని దశాబ్దాలుగా టిడిపి పార్టీని నమ్ముకొని, ఎన్ని ఒడిదుడుకులు వచ్చినప్పటికీ పార్టీ మారకుండా ఉండడంతో పాటు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ కుటుంబానికి వీర విధేయులుగా ఉండడంతోపాటు టీడీపీ పార్టీ కి నమ్మినబంటుగా ఉంటూ వస్తున్నారు. ఈమెకు వైస్ చైర్మన్ పదవి కేటాయిస్తే పట్టణ ప్రజలతో పాటు యాదవ కులస్తులు కూడా సంతోషం వ్యక్తం చేస్తారనే విషయాన్ని టీడీపీ పార్టీ అధిష్టానం పరిశీలించినట్లు తెలిసింది. ఏది ఏమైనాప్పటికీ ఆసక్తికరం రేపుతున్న నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి త్వరలోనే ఫుల్ స్టాప్ పడేటట్లు కనిపిస్తోంది.

ఒక్క అవకాశం ఇవ్వండి... భానుముక్కల ధనలక్ష్మి (26 వార్డు కౌన్సిలర్):-

రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్, టిడిపి అధిష్టానం నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఒక అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాం. నంద్యాల పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు నా శ్రేయ శక్తులుగా కృషి చేస్తాను. గత 40 ఏళ్లుగా టిడిపి పార్టీని నమ్ముకుని మా కుటుంబం ఉంటున్నాం. టిడిపి పార్టీ పెద్దలు ఒక్కసారి మా కుటుంబం పై దయ చూపాలని కోరుకుంటున్నాం.


పీసీఐ తన చట్టబద్ధమైన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి

● లాఠీచార్జి, బాష్పవాయు ప్రయోగాల సమయంలో తప్పించుకునే మార్గాలు చూసుకోవాలని జర్నలిస్టులకు సూచించడం బాధాకరం

● క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి

● ఏపీయు డబ్ల్యూ జె ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు

కర్నూలు సిటీ నంది పత్రిక ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) తనకు పార్లమెంటు చట్టం ద్వారా కల్పించిన చట్టబద్ధమైన బాధ్యతలను విస్మరించకుండా సక్రమంగా నిర్వర్తించాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐ జె యు) జాతీయ కార్యవర్గ సభ్యులు ఈ.ఎన్. రాజు, జాతీయ సమితి సభ్యులు కే. నాగరాజు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీ యు డబ్ల్యూ జె) రాష్ట్ర ఉపాధ్యక్షులు గోరంట్ల కొండప్ప తదితరులు డిమాండ్ చేశారు. నవంబర్ 16 న జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ యు డబ్ల్యూ జె ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ఆవరణలోని పౌర సమాచార సంబంధాల శాఖ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐ అండ్ పీఆర్ డీడీ జయమ్మ కేక్ కట్ చేసి జర్నలిస్టులకు జాతీయ పత్రికా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ.. పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ, జర్నలిజంలో నైతిక విలువలు, వృత్తి ప్రమాణాలు, జర్నలిస్టుల వృత్తిగౌరవాన్ని పెంపొందించేందుకు భారత పార్లమెంటు చట్టం ద్వారా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటైందన్నారు. 1966 నవంబర్ 16న అధికారికంగా తన కార్యకలాపాలను ప్రారంభించిందని, ఆ చారిత్రాత్మక రోజును ఏటా జాతీయ పత్రికా దినోత్సవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం కేవలం వార్షిక వేడుకగా మాత్రమే మిగిలిపోకూడదని, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ, వర్కింగ్ జర్నలిస్టుల వేతన సవరణ, మెరుగైన పని పరిస్థితులు, మీడియా సిబ్బంది రక్షణ, మహిళా జర్నలిస్టులకు పని ప్రదేశాల్లో భద్రత వంటి కీలక అంశాలపై చర్చలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.



తాజాగా నవంబర్ 16న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జారీ చేసిన భద్రతా మార్గదర్శకాలు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నాయని విమర్శించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించాల్సిన పీసీఐ, అందుకు భిన్నంగా జర్నలిస్టులు నిరసన ప్రదేశాలకు దూరంగా ఉండాలని, లాఠీచార్జి, బాష్పవాయు ప్రయోగాల సమయంలో తప్పించుకునే మార్గాలను చూసుకోవాలని సూచించడం బాధాకరమన్నారు. ఇలాంటి సూచనలు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను, సంఘటనలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల ప్రాథమిక విధులకు విఘాతం కలిగించేలా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను సంబంధిత వ్యవస్థలు విస్మరించకూడదని, పీసీఐ తన చట్టబద్ధమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేలా వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమం గట్టిగా డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి అంజి, మాజీ కోశాధికారి హుస్సేన్, నగర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఏపీ యు డబ్ల్యూ జె నాయకులు అశోక్ గౌడ్, కుమార్, భాస్కర్, రమేష్, రమేష్ రెడ్డి, దిశ బ్యూరో మనోహర్, నాయకులు ఫయాజ్, అసిఫ్, ఏపీ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్. సుధాకర్, వీడియో జర్నలిస్ట్ సంఘం నాయకులు చంద్రశేఖర్, మద్దిలేటి, శేఖర్, రాజు, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు స్టేజి వన్ అధికారుల నియామకం



బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 16: బండి ఆత్మకూరు మండలంలో రెండో విడత జరగబోయే సాధారణ ఎన్నికలకు సంబంధించి స్టేజి వన్ అధికారులను నియమిస్తూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ ఎలక్షన్ అథారిటీ, ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 18 నుండి 20 తేది వరకు నామినేషన్లకు సంబంధించి, తర్వాత 29న జరిగే గ్రామ పంచాయతీ సర్పంచుల ఎన్నికల వరకు స్టేజి వన్ అధికారులు పనిచేస్తారు. అధికారుల నియామకానికి గాను ఆయా మండలాల్లోని కళాశాల ప్రిన్సిపల్ లను లెక్చరర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులను స్టేజి వన్ (రిటర్నింగ్ అధికారులు) అధికారులుగా నియమించారు. బండి ఆత్మకూరు మండలంలోని 20 గ్రామాలను ఏడు క్లస్టర్లుగా విభజించారు. బండి ఆత్మకూర్ క్లస్టర్ పరిధిలో కాకునూరు ఎర్రగుంట్ల గ్రామాలకు అవుకు రవి, ఏ కోడూరు క్లస్టర్లో బికోడూరు, పార్నపల్లె గ్రామాలకు కె వెంకటేశ్వరరావు, ఈర్ణపాడు క్లస్టర్లో కడమల కాల్వ, వెంగళరెడ్డి పేట గ్రామాలకు అబుదుర్రాఫీ, నారాయణపురం క్లస్టర్లో చిన్నదేవులాపురం గ్రామాలకు డి మౌలాలి, సింగవరం క్లస్టర్ లో రామాపురం, సోమయాజుల పల్లె గ్రామాలకు వెంకటేశ్వరరావు, లింగాపురం క్లస్టర్ లో జి సి పాలెం గ్రామాలకు లెక్చరర్ రఘునాథరెడ్డిని నియమిస్తూ ఆర్డిఓ వెంకట శివ ఉత్తర్వులు జారీ చేశారు.

గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులు



బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 16: గ్రంథాలయల ఏర్పాటులో ఉద్యమాలు నిర్వహించిన ప్రముఖులకు నివాళులర్పించారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బండి ఆత్మకూరు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి రవిరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య ఎస్ఆర్ రంగనాథన్ గాడిచర్ల హరి సర్వోత్తమరావుల చిత్రపటాలకు బండి ఆత్మకూరు డిప్యూటీ సర్వే తహసిల్దార్ శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి రవిరాజు మాట్లాడుతూ నాటి గ్రంథాలయ ఉద్యమకారుల కృషి త్యాగఫలం కారణంగా గ్రంథాలయాలు ఏర్పాటు అయ్యాయని పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ రుక్సానా తో పాటు భవిష్య స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నెట్టేకల్ గ్రామ టిడిపి సర్పంచ్ అభ్యర్థి జయలక్ష్మి నామినేషన్



నంది పత్రిక ఆదోని ప్రతినిధి ఆదోని నియోజకవర్గం లోని నెట్టికల్ గ్రామం టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా జయలక్ష్మి సోమవారం కూటమి ప్రభుత్వం నాయకులు మధ్య అంగరంగ వైభవంగా నామినేషన్ దాఖలు వేయడం జరిగింది నెట్టకల్ టిడిపి అభ్యర్థి జయలక్ష్మి మాట్లాడుతూ నాకు ఒక్కసారి ఓట్లు వేసి వేయించి గెలిపిస్తే



మా గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుంటామని ఆమె అన్నారు అలాగే గ్రామంలో త్రాగునీటి సమస్య, సిసి రోడ్లు సమస్య, డ్రైనేజ్ సమస్య, వీధి దీపాలు సమస్యలను మరి ఇంకా ఏమైనా గ్రామ సమస్యలును పరిష్కరిస్తామన్నారు అందుకోసం ప్రతి ఒక్కరు నాకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక నాలుగు లక్ష రూపాయలతో అంగన్వాడి కేంద్రాన్ని రిపేర్ చేయడం జరిగింది అలాగే 30 లక్షలతో సిసి రోడ్లను వేయడం జరిగిందన్నారు అలాగే గ్రామంలో త్రాగునీటి కొళాయిలు పైపులైను 10 లక్షలతో వేయడం జరిగిందన్నారు . అందుకోసం గ్రామంలో ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి వాటిని కూడా నన్ను గెలిపిస్తే దశలవారీగా గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని ఆమె అన్నారు అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా మార్పు రావాలి మార్పు వస్తేనే మన గ్రామం అభివృద్ధి చెందుతుంది అందుకోసం ప్రతి ఒక్కరు టిడిపికి ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు

ఘనంగా కర్నూల్ లో ప్రసన్న మెస్ ప్రారంభం



కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూల్ నగరంలోని అమరావతి కాంప్లెక్స్, స్టేడియం రోడ్, యస్బిఐ సర్కిల్ లో నూతనంగా ప్రారంభించిన ప్రసన్న మెస్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న

కమ్మరి పార్వతమ్మ

ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్,

నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రసన్న మెస్ ను ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. రుచికరమైన, శుచికరమైన భోజనంతో ప్రసన్న మెస్ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో...

ప్రసన్న మెస్ హోటల్ ప్రొప్రైటర్ – ప్రసన్న కుమారి

నవయుగ హోటల్ ప్రొప్రైటర్ – అరుణ

48వ వార్డు కార్పొరేటర్ – ఎస్. రాఘవేంద్ర

తదితరులు పాల్గొన్నారు.

రామదుర్గం వైసీపీ సర్పంచ్ అభ్యర్థిగా కొండ్ల కృష్ణ నామినేషన్

నంది పత్రిక ఆదోని ప్రతినిధి ఆలూరు నియోజకవర్గం లోని రామదుర్గం వైసీపీ సర్పంచ్ అభ్యర్థిగా



కొండ్ల కృష్ణ సోమవారం నామినేషన్ దాఖలు వేయడం జరిగింది రామదుర్గం వైసీపీ సర్పంచ్ అభ్యర్థి కొండ కృష్ణ మాట్లాడుతూ నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి రామదుర్గం గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు మీరు మీ ఓటు మార్పు వల్లే రామదుర్గం రూప రేఖలు మారుతాయి అన్నారు గతంలో ఎన్నడూ లేని విధంగా రామదుర్గం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దుతానని ఆయన అన్నారు అందుకోసం ఓటు నోటుకు అమ్ముడు పోకుండా నిజాయితీతో ఓట్లు వేసి వేయించి నన్ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు అదేవిధంగా రేపటి నుంచి ప్రచారంలో భాగంగా మేము ఏవైతే హామీలు ఇస్తామో వాటిని కచ్చితంగా నెరవేరిస్తానని ఆయన అన్నారు మార్పు జరిగితే తప్ప గ్రామం అభివృద్ధి చెందదు అది ఒకటి గుర్తుపెట్టుకోండి రామ దుర్గం ప్రజలు. నేను రాజకీయ నాయకుడు కుటుంబం నుంచి గాని లేకపోతే ఒక ఉన్నత స్థానం కుటుంబం నుంచి నేను రాజకీయ లోకి రాలేదు నేను ఒక రైతు బిడ్డగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రైతు కష్టాలు ఎలా తెలుసు గ్రామ సమస్యలు కూడా అలాగే తెలుసుకొని పరిష్కరిస్తానని ఆయన అన్నారు గ్రామంలో త్రాగునీటి సమస్య, డ్రైనేజ్ సమస్యలు, వీధి దీపాల సమస్యలు, గ్రామానికి రామదుర్గం నుంచి ప్రతిరోజు ఎంతోమంది విద్యార్థులు చదువుకోవడానికి మరియు గ్రామ ప్రజలు నిత్యావసరాల కోసం పట్టణ ఆదోని ఆలూరు గుంటకల్ కు, మరియు ఆరోగ్య సమస్యల కోసం పట్టణాలకు కర్నూలుకు అనంతపురం కు వెళ్లాలంటే రామదుర్గం నుంచి రోడ్డుకు రెండున్నర కిలోమీటర్లు రోడ్డు అద్వానంగా మారిందని దీని ఎవరు పట్టించుకోవడంలేదని ఇలాంటి సమస్యలను ప్రజలు దృష్టిలో పెట్టుకొని నాకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను అని అన్నారు అలాగే ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే దశలవారీగా వాటిని నేను పరిష్కరిస్తామని ఆయన అన్నారు అందుకోసం రేపు జరగబోయే ఎన్నికల తుఫాన్ ప్రభావం ఎలా ఉంటుందో అలా నాకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ఆయన అన్నారు

కిమ్స్ హాస్పిటల్ మరణాలపై సమగ్ర విచారణ జరిపించాలి

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూల్ కిమ్స్ హాస్పిటల్ కి వస్తున్న పేషెంట్లు హాస్పిటల్




హాస్పిటల్ లో వైద్యుల, హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా జరుగుతున్న మరణాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు డిమాండ్ చేశారు సోమవారం స్థానిక సీఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్నలు మాట్లాడుతూ చిన్నచిన్న అనారోగ్య సమస్యలతో వైద్యం కోసం ఎన్నో ఆశలతో కిమ్స్ యాజమాన్యం నిర్లక్ష్యము, అనుభవం లేని డాక్టర్ల ట్రీట్మెంట్ వల్ల శవం గా వస్తున్నారని, కిమ్స్ హాస్పిటల్లో జరుగుతున్న మరణాలపైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిర్లక్ష్యం విడనాడి సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు కిమ్స్ హాస్పటల్లో మొన్న రోషన్, నిన్న రమణారెడ్డి నేడు శ్రీనాక్షి అనే 15 నెలల పాప ప్రాణాలు కోల్పోయారని ఈ విషయాలు హాస్పటల్ యాజమాన్యం నిర్లక్ష్యాన్ని ప్రశ్నించడం వల్ల బేటికి వచ్చిన సంఘటనలు అని బయటకురా నీ మరణాలు మరెన్నో మరణాలు సంభవించాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు కావున కర్నూలు జిల్లా కలెక్టర్ , అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిర్లక్ష్యం విడనాది కిమ్స్ హాస్పిటల్ లో ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అర్హత కలిగిన డాక్టర్లు వైద్యం చేస్తా ఉన్నారా లేదంటే ఆర్ఎంపీ డాక్టర్లు వైద్యం చేస్తున్నారా? ఎందుకు చిన్నచిన్న అనారోగ్య సమస్యలతో వచ్చిన వారు సైతం ప్రాణాలు కోల్పోతున్నారో సమగ్రంగా విచారణ జరిపించి మరొకరి ప్రాణం బలికాకముందే కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యంపై, నిర్లక్ష్యంగా ట్రీట్మెంట్ చేస్తున్న కిమ్స్ హాస్పిటల్ డాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోను ప్రజల ప్రాణాలు కాపాడాలని వారి డిమాండ్ చేశారు అలా కాని పక్షంలో ఏఐవైఎఫ్ గా కిమ్స్ హాస్పిటల్ ముందర కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు వీరేశ్, ఏఐవైఎఫ్ నగరనాయకులు చంటి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

వై.సి.పి.ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓడించారు వై.సి.పి. కార్యాలయానికి

తాళం వేసి పక్కరాష్ట్రానికి వెళ్లు జగన్ - కుడా చైర్మన్ సోమిశెట్టి

కర్నూల్ సిటీ నంది పత్రిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిని గెలిపించి, వై.సి.పి.ని చిత్తు చిత్తుగా ఓడించినందున ప్రజల తీర్పును గౌరవించి వై. యస్. జగన్మోహన్‌రెడ్డి పార్టీని రద్దు చేసుకొని వై.సి.పి. కార్యాలయానికి తాళం వేసుకొని పక్క రాష్ట్రానికి వలసవెళ్ల వలసినదిగా కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు జగన్మోహన్‌రెడ్డికి సూచించారు. జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పత్రికలవారితో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో గత ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు పరిచినందున ప్రజలలో నమ్మకం ఏర్పడిందనీ, అందుకే వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులను గెలిపించి జగన్కు బుద్ధి చెప్పారనీ, అయినా జగన్మోహన్‌రెడ్డి లో ఇంకా మార్పు రాలేదనీ, చంద్రబాబు, లోకేష్ పై విమర్శలకు పూసుకుంటున్నారనీ, ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా వారి పార్టీ వారిపై వారే



దాడులు చేసుకొని టిడిపిపై నిందలు వేశారనీ, ఇది జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. నేడు పులివెందులలో కూడా వై.సి.పి. ఓటమి చెందిందంటే దానికి కారణం జగన్ అప్రజాస్వామిక విధానాలు, నిరంకుశత్వమే కారణమనీ, ఏరోజు ప్రజాస్వామ్య బద్దంగా ఓట్లు వేసిన దాఖలాలు లేవనీ, జగన్ అరాచకాలతోనే ఇన్ని రోజులు గెలుపొందారనీ, అయితే చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి కారణంగా పులివెందుల ప్రజలు బయటకు వచ్చి ఓటింగులో పాల్గొని స్వేచ్ఛగా ఓటు వేసినందునే వై.యస్.ఆర్.సి.పి. ఓటమి చెందిందనీ అన్నారు. చంద్రబాబునాయుడు పై నమ్మకం ఉన్నందువల్లనే ఇటీవల విశాఖలో జరిగిన నదస్సుకు వివిధ దేశాలనుండి హాజరైన ప్రతినిధులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం కుదుర్చుకున్నారనీ, ఇది కేవలం చంద్రబాబు పై ఉన్న నమ్మకంతోనే సాధ్యమైందనీ, దీనికి కృషిచేసినటువంటి నారా లోకేష్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ధృఢ సంకల్పం వల్లనే నేడు దేశ, విదేశాల నుండి రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావడం జరిగిందనీ, అదే జగన్మోహన్‌రెడ్డి హయాంలో వారి దనదాహాన్ని బరించలేక ఎంతో మంది పారిశ్రామిక వేత్తలు తమ పెట్టుబడులను రద్దు చేసుకొని, పరిశ్రమలను స్థాపనకు పక్కరాష్ట్రాలకు తరలి వెళ్లారనీ గుర్తుచేశారు. జగన్ హయాంలో కేవలం మద్యం, ఇసుక, మైనింగ్ మాఫీయాల ద్వారా కోట్లాది ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. జగన్మోహన్‌రెడ్డి 44 వెలకోట్ల ప్రజాధనాన్ని దోచేసినందునే 16 నెలలు జైలులో గడిపి, ప్రస్తుతానికి కూడా బెయిల్పై బయట ఉన్న ఆర్థిక నేరస్తుడనీ, ఇలాంటి వారిని నమ్మి మరోసారి రాష్ట్ర ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని సమూలంగా నాశనం చేస్తారనీ అన్నారు. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు బలపర్చినటువంటి అభ్యర్థులను గెలిపించి మీ గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మోడి గారి సహకారంతో కూటమి ప్రభుత్వం అభివృద్ధిపథంవైపు ముందుకు వెల్తున్నందున ప్రస్తుతం మీరు వేసే ప్రతి ఓటు కూడా మీ గ్రామానికి తోడ్పడేలా జాగ్రత్తగా మీ ఓటుహక్కును సద్వినియోగం చేసుకొని మరోసారి చంద్రబాబు కి మీ అండదండలు అందివ్వాలనీ, జగన్మోహన్‌రెడ్డికి గట్టి గుణపాఠం చెప్పాలనీ విజ్ఞప్తిచేస్తున్నాను.

గోవింద పల్లె వైసీపీ అభ్యర్థిగా నారాయణ నామినేషన్ దాఖలు

సిరివెళ్ల.(నంది పత్రిక). సిరివెళ్ల మండల పరిధిలోని



గోవింద పల్లె గ్రామపంచాయతీ కార్యాలయంలో నారాయణ

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నారాయణ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గోవింద పల్లె ప్రజల మద్దతుతో,వైఎస్సార్సీపీ పార్టీ తరఫున నారాయణ అభ్యర్థిగా బరిలో నిలిచారు. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు,ప్రజలకు అందించిన సేవలను దృష్టిలో ఉంచుకుని గోవింద పల్లె ప్రజలందరూ నారాయణ అభ్యర్థిత్వానికి మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగడం. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం. తాగునీరు,డ్రైనేజీ,వీధి దీపాలు,రహదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం. గ్రామంలో ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం. మహిళలు,వృద్ధులు,యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం. ప్రజల ఆశీస్సులు,మద్దతుతో నారాయణ ఎన్నికల బరిలో ముందుకు సాగుతున్నారు.

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

విద్యుత్ రంగ ప్రైవేటీకరణను నిలిపివేయాలి -- చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఖాజీపేట (నంది పత్రిక) నవంబర్ 16



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని, విద్యుత్ రంగ ప్రైవేటీకరణను విరమించుకోవాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మైదుకూరు డివిజన్ కార్యాలయ ఆవరణలో డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి డిస్కం అధ్యక్షుడు బి. నాయబ్ రసూల్, కడప జిల్లా అధ్యక్షుడు బి.ఎన్. నాగసుబ్బయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దశాబ్దాల కార్మిక పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను నీరుగార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ చట్టాన్ని, విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ ప్రయత్నాలను నిలిపివేయాలని కోరారు. విద్యుత్ రంగ ప్రైవేటీకరణతో పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతుందని, స్మార్ట్ మీటర్ల విధానాన్ని కూడా విరమించుకోవాలని పేర్కొన్నారు. కార్మికులందరికీ చట్టబద్ధమైన కనీస వేతనం, సామాజిక భద్రత, శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని కార్మికులు, విద్యుత్ ఉద్యోగులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు డివిజన్ అధ్యక్షుడు బండి రామ్మోహన్, పాల శీను, జల్లి వెంకటరమణ, వెంకటేశు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు నైతిక విలువలు,

వృత్తి ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి

జాతీయ పత్రికా దినోత్సవంలో చిన్న హాసన్, బ్రహ్మం నాయక్ పిలుపు

వెలుగోడు నవంబర్ 16 (నంది పత్రిక):సమాజానికి వాస్తవాలను తెలియజేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి జర్నలిస్టు వృత్తిపరమైన నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్టార్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్న హాసన్, మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మం నాయక్ పేర్కొన్నారు. జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వెలుగోడులోని స్థానిక స్టార్ యూత్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. సమాచార వ్యవస్థలో వచ్చిన మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా జరిగే సంఘటనలు క్షణాల్లో ప్రజలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. అయితే వార్తలను వేగంగా అందించే క్రమంలో వాస్తవాలను నిర్ధారించుకోకుండా ప్రచురించడం వల్ల కొన్ని సందర్భాల్లో తప్పుదోవ పట్టించే సమాచారం ప్రజల్లోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు.



అనుభవజ్ఞులైన జర్నలిస్టులు సైతం అప్పుడప్పుడు పొరపాట్లు చేసే అవకాశం ఉన్నందున ప్రతి వార్తను క్షుణ్ణంగా పరిశీలించి, నిజానిజాలను నిర్ధారించుకున్న తర్వాతే ప్రచురించాలని సూచించారు. ప్రజలకు సరైన సమాచారం అందించడం, సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యత అని అన్నారు.భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ, జర్నలిజంలో నైతిక విలువలు, వృత్తి ప్రమాణాలు, పత్రికా రంగ గౌరవాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో భారత పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పాటైన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 1966 నవంబర్ 16న అధికారికంగా తన కార్యకలాపాలను ప్రారంభించిందని వివరించారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 16న జాతీయ పత్రికా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు.జర్నలిస్టుల హక్కులు, భద్రతకు ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వాలి ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా సభ్యులు రఘు రాముడు, జర్నలిస్టులు గోగుల రాము, నజీర్ అహమ్మద్, నూరుల్లా మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను కాపాడటంతో పాటు వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. జర్నలిస్టుల వేతన సవరణ, మెరుగైన పని పరిస్థితులు, మీడియా సిబ్బందికి రక్షణ, మహిళా జర్నలిస్టులకు పని ప్రదేశాల్లో భద్రత కల్పించడం వంటి కీలక అంశాలపై ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తూ ప్రజా సమస్యలు, నిరసనలు, ఆందోళనలు, ఇతర కీలక పరిణామాలను ప్రజలకు చేరవేసే జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, పోలీసు యంత్రాంగంపై ఉందన్నారు. అయితే కొన్ని సందర్భాల్లో నిరసన ప్రదేశాలకు జర్నలిస్టులు దూరంగా ఉండాలని, లాఠీచార్జి లేదా బాష్పవాయు ప్రయోగాలు జరిగినప్పుడు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని జర్నలిస్టులకే సూచనలు చేయడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు.క్షేత్రస్థాయిలో పనిచేసే విలేకరుల భద్రతకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు వారి విధులకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు. ప్రజాస్వామ్యంలో పత్రికా రంగం నాలుగో స్తంభంగా కీలక బాధ్యత నిర్వహిస్తోందని, అలాంటి రంగంలో పనిచేసే జర్నలిస్టుల హక్కులు, స్వేచ్ఛ, భద్రతను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తనకు చట్టబద్ధంగా అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టు సంఘాల ఉద్యమాలు మరింత బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వృత్తిలో నైతిక విలువలను కాపాడుకుంటూ ప్రజలకు నిష్పక్షపాతమైన వార్తలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్టార్ యూత్ అసోసియేషన్ సిబ్బంది ఖాదర్ వలి, ఆఫ్జల్ హుస్సేన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలతో కూడిన జర్నలిజం ఎన్నటికీ సజీవంగా ఉంటుంది

- పాత్రికేయ వృత్తి గౌరవప్రదమైనది
- జాతీయ పత్రికా దినోత్సవ సదస్సులో పాల్గొన్న రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి రామకృష్ణారెడ్డి
- జర్నలిస్టుల హక్కుల సాధనకు కలిసికట్టుగా పోరాడుదాం
- ఏపీయుడబ్లుజె నాయకులు

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 16 (నంది పత్రిక



నైతిక విలువలతో కూడిన జర్నలిజం ఎన్నటికీ సజీవంగా ఉంటుందని, సమాజంలో పాత్రికేయ వృత్తి గౌరవప్రదమైనదని, జాతీయ పత్రికా దినోత్సవ సదస్సులో పాల్గొన్న రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు కలిసికట్టుగా పోరాడుదామని ఏపీయుడబ్లుజె యూనియన్ నాయకులు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల మినీ ఆడిటోరియంలో జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల భద్రత అనే అంశంపై సోమవారం సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్లుజె గౌరవాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, రమణారెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ బాషా, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాజకుమార్ రెడ్డి, వైఫై బాషా, సీనియర్ పాత్రికేయులు జైనులాద్దీన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత పార్లమెంటు చట్టం ద్వారా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పడిందని, 1966 నవంబరు 16న అధికారికంగా తన కార్యకలాపాలను ప్రారంభించిందన్నారు. ఈ చారిత్రాత్మకమైన ఆ తేదీని "జాతీయ పత్రికా దినోత్సవం"గా ప్రతియేటా నిర్వహిస్తుంటామన్నారు. జర్నలిస్టులు వాస్తవాలను నిర్ధారించుకుని వార్తలు ప్రచురించాలనీ, ఐక్యతతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రస్తుతం ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. వార్తలు క్షణాల్లో ప్రజల్లోకి చేరుతున్నాయని, అయితే వార్తలను వేగంగా అందించే క్రమంలో కొన్నిసార్లు అనుభవజ్ఞులైన జర్నలిస్టులు సైతం పొరపాట్లు చేసే అవకాశం ఉందన్నారు. కాబట్టి వార్తలను ప్రచురించే ముందు వాటి వాస్తవాలను నిర్ధారించుకోవడం ప్రతి జర్నలిస్టు బాధ్యతన్నారు. సోషల్ మీడియాలోనూ నిజానిజాలను పరిశీలించిన తర్వాతే వార్తలను పోస్టు చేయాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పలు కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఇంటి స్థలాల సమస్య అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికలు పూర్తయిన అనంతరం జర్నలిస్టులందరం ఐక్యంగా ముందుకు వచ్చి, పెద్దల సమక్షంలో సమావేశమై ఇంటి స్థలాల సమస్య పరిష్కారానికి సమష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కొత్తగా పత్రికలు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు సైతం ఇంటి స్థలం లభిస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

జర్నలిస్టుల హక్కుల కోసం ఐజేయూ నిరంతరం పోరాటం చేస్తోందని, గతంలో బస్ పాస్‌లు, హెల్త్ కార్డుల సాధన కోసం ఏపీయుడబ్లుజె కృషి చేసిందని వివరించారు. చివరిగా మీడియా మిత్రులందరూ తమ పత్రికా రంగ అనుభవాలను ఈ వేదిక ద్వారా పంచుకోవాలని, ఒకరి అనుభవాలు మరొకరికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్లుజె జిల్లా కమిటీ, పట్టణ కమిటీ నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏపీయుడబ్లుజె జిల్లా, పట్టణ కమిటీ సభ్యులు రాజశేఖర్, టివి9 సాయి, శిల్ప మధు, ప్రసాద్, ప్రభాకర్, చోటు సింగ్, శ్రీను, మల్లి, నాగేంద్ర, భరత్, గోపాల్, పవన్, శివకుమార్, నాగమణి, ఎలిజబెత్ రాణి, హరి, రాజేష్, గౌస్, మాలిక్, ఇమ్రాన్, ద్వారక, కిరణ్, సత్యం, హాజీ సలాంతో పాటు పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన మరియు పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం"

నంది పత్రిక కర్నూలు బ్యూరో : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ



కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆదేశాల మేరకు, బాల్య వివాహాల నిర్మూలన మరియు బాలలపై జరిగే లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని కర్నూలులోని నైస్ యూత్ ఫర్ కల్చర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ, నైస్ యూత్ ఫర్ కల్చర్ ఎడ్యుకేషన్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్, కె.వి.ఆర్ కళాశాల మరియు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 117 సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లీగల్ సర్వీసెస్ యూనిట్ సభ్యులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడటం తీవ్రమైన నేరమని, ప్రతి ఒక్కరూ బాలల హక్కులను గౌరవించి వారి రక్షణకు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించకుండా, ఎక్కడైనా అలాంటి సంఘటనలు జరిగినట్లు తెలిసినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, బాలబాలికలకు విద్య, భద్రత, సమాన అవకాశాలు కల్పించడంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ అధ్యక్షులు లయన్ టి. గోపీనాథ్, కె.వి.ఆర్ కళాశాల అధ్యాపకులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. బాల్య వివాహాల రహిత సమాజ నిర్మాణం, బాలల హక్కుల పరిరక్షణ, మహిళా మరియు శిశు భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. బాలల భవిష్యత్తును కాపాడటం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం విద్యా విద్యార్థిని విద్యార్థులు మరియు కళాశాల విద్యార్థులచే బాల్య వివాహాల నిరోధం అమలు మరియు పోక్సో ఆక్ట్ పైన ప్రతిజ్ఞ చేయించారు.

యర్రగుంట్ల తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కమతం శ్యామల నామినేషన్ దాఖలు



శిరివెళ్ల :(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో టిడిపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. యర్రగుంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి సచివాలయం 1 కార్యాలయంలో నీటి సంఘం అధ్యక్షులు కమతం లక్ష్మిరెడ్డి, మాజీ సర్పంచ్ కమతం పుల్లారెడ్డి, మండ్ల హుస్సేనపప్ప, యూత్ లీడర్ ఎదుర్ల నాగ సురేష్, మరియు ఇతర ప్రముఖుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కమతం శ్యామల సోమవారం ఎన్నికల అధికారులకు నామినేషన్ దాఖలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడు ఏళ్లలో ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ,అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని, తనను గెలిపిస్తే ఎర్రగుంట్ల మేజర్ పంచాయతీ నీ భూమా అఖిలప్రియ సహకారంతో అన్ని విధాలా అభివృద్ధి చేస్తానాని ఆయన అన్నారు. స్థానంలో తెలుగుదేశం పార్టీ తరపున విస్తృత ప్రచారం నిర్వహించి విజయమే ధ్యేయంగా కృషి చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు, యూత్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కోటపాడు సర్పంచ్ బరిలో కల్లూరి శేష ఓబులరెడ్డి



శిరివెళ్ల (నంది పత్రిక):- సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా కల్లూరి శేష ఓబులరెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కాగా సర్పంచ్ గా శేష ఓబులరెడ్డి, వార్డు మెంబర్లు నామినేషన్ల ఘట్టాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన శేష ఓబుల రెడ్డి సతీమణి కల్లూరి శకుంతలమ్మ తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఉండడం మొదటినుండి భూమ కుటుంబం వెంటే నడుస్తూ ఉండడం వల్ల టిడిపి మరియు భూమా అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

నూతన వధూవరులను.. ఆశీర్వదించిన . బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి



జూపాడు బంగ్లా నవంబర్ 16 (నంది పత్రిక) మండల పరిధిలోని తంగడంచ గ్రామంలో వైసీపీ కార్యకర్త తప్పేట మోజేష్ కుమారుడునీ వివాహ వేడుకకు ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హాజరై నూతన వధూవరుల కు వివాహ జీవితంలో ఆనందముగా జీవించి సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆశీర్వదించి అనంతరం శు భాకాంక్షలు తెలిపారు. తంగడంచ గ్రామంలో ఏబీఎం చర్చి ప్రతిష్టకు లక్ష రూపాయలు బహుమతిగా అందజేశారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి సంఘ పెద్దలు తప్పేట పేతురు, ఇస్కాల సురేష్, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ తోకల కృష్ణారెడ్డి, వెంకటరమణ రెడ్డి, దినేష్, నాగార్జున రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,సురేష్, బాబు రెడ్డి, తెలుగు ఆంజనేయులు, పెద్ద సుంకన్న, అజీమ్,, శ్రీనివాసులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులకు దోమతెరల పంపిణీ

వెలుగోడు (నవంబర్ 16): వెలుగోడు మండలం వేల్పనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలోని సోషల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహంలో సోమవారం వైద్య అధికారి డాక్టర్ ప్రణీత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దోమతెరలను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా వసతి గృహంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ.. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రిపూట విధిగా దోమతెరలను వినియోగించాలని, వసతి గృహ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని అవగాహన కల్పించారు.?ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ శ్రీనివాసులు, హాస్టల్ వార్డెన్ అంకన్న, సీహెచ్ఓ బేబీ, ఎంపీహెచ్ఏ బాలకృష్ణ, ఏఎన్ఎం మునీంద్రమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



వెలుగోడు మండలంలో రెండో విడత పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

వెలుగోడు నవంబర్ 16 నంది పత్రిక: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం రెండో విడత గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలకు సంబంధించి సోమవారం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం నంద్యాల జిల్లాలోని వెలుగోడు మండలంలో రెండో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో భాగంగా గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల ప్రక్రియ చేపట్టనున్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 18వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల దాఖలుకు గడువు ముగియనుంది. 21వ తేదీన ఉదయం 8 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు.22వ తేదీన నామినేషన్ల తిరస్కరణపై అప్పీళ్లకు అవకాశం కల్పించగా, 23వ తేదీన అప్పీళ్ల పరిష్కారం చేపడతారు. 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నారు. ఈ నెల 29వ తేదీన ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అవసరమైన చోట పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటించనున్నారు. ఫలితాల ప్రకటన అనంతరం అదే రోజు ఉపసర్పంచ్ ఎన్నిక కూడా నిర్వహించనున్నారు. రెండో విడత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో వెలుగోడు మండలంలోని గ్రామాల్లో రాజకీయ సందడి మొదలుకానుంది. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలను దక్కించుకునేందుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆశావహులు ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్నారు.

పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ జనసేన సర్పంచ్ అభ్యర్థిగా జోడు సావిత్రమ్మ నామినేషన్





పోరుమామిళ్ల, నవంబర్ 16: (నంది పత్రిక): బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ జనసేన పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జోడు తిరుపతయ్య సతీమణి జోడు సావిత్రమ్మను పార్టీ ప్రకటించింది. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు గ్రామ నాయకులు, కార్యకర్తల ఏకాభిప్రాయంతో ఆమె అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. దీంతో జనసేన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో కడప పార్లమెంట్ నిర్వాహక దళ్ సభ్యుడు మరియు, పోరుమామిళ్ల-1 ఎంపీటీసీ శీలం శెట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. జోడు సావిత్రమ్మ నాయకులు, కార్యకర్తలతో కలిసి పోరుమామిళ్లలోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపం నుంచి పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జోడు సావిత్రమ్మకు మద్దతు తెలిపారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి



పోరుమామిళ్ల నవంబర్ 16 (నంది పత్రిక):బద్వేల్ నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియను గత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలతో పోలిస్తే పోలీసులు సజావుగా నిర్వహిస్తుండటంపై మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా, వారు నిర్భయంగా నామినేషన్లు దాఖలు చేసుకునేలా, ప్రచారం నిర్వహించుకునేలా పోలీసు అధికారులు భరోసా కల్పించాలని కోరారు. గత ఎన్నికల్లో మాదిరిగా అభ్యర్థులను పోలీస్ స్టేషన్లకు పిలిపించి బెదిరించడం, భయపెట్టడం వంటి చర్యలకు పాల్పడకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. పార్టీలకు అతీతంగా జరిగే ఈ ఎన్నికల్లో ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉందన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు ఉండవని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరూ భయపడకుండా నిర్భయంగా ప్రచారం చేసుకోవాలని కోరారు. ఎవరైనా పోలీసు అధికారులు అభ్యర్థులపై నామినేషన్లు ఉపసంహరించుకోవాలని బలవంతం చేసినా, ఒత్తిడి తెచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాంటి ఘటనలపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సక్రమంగా, నిష్పక్షపాతంగా జరిగితే గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని, లేనిపక్షంలో అనవసర ఘర్షణలు, కక్షలకు దారితీసే అవకాశం ఉందని పోతిరెడ్డి నాగార్జున రెడ్డి అభిప్రాయపడ్డారు.

జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్, కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-20న ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

నంద్యాల బ్యూరో, నవంబరు 16(నంది పత్రిక):- ఈ నెల 20న నిర్వహించనున్న జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్, కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం నంద్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు



సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేలా వేదిక (డయాస్), సమావేశ మందిరంలో టేబుళ్ల ఏర్పాటు, సభ్యుల సీటింగ్, సంబంధిత అధికారుల స్థానాలు తదితర అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. చైర్మన్, వైస్ చైర్మన్, కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికకు సంబంధించి మొత్తం మూడు పదవుల భర్తీకి అవసరమైన ఏర్పాట్లను ఎన్నికల నిబంధనల ప్రకారం సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా పరిషత్ సీఈఓ శివశంకర్, పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, ఎంపీడీఓ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాగ్ ఒప్పందాని నవంబర్ 16 తేదీ లోపు అమలు చేయాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు ప్రభుత్వానికి కోరారు

ఎమ్మిగనూరు నవంబర్ 16(నంది పత్రిక) శ్రీ బాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని ప్రజా



సంఘాల ఐక్య వేదిక నాయకులు ప్రభుత్వానికి కోరారు ఈ సందర్భంగా ప్రజా సంఘాలు ఐక్య వేదిక నాయకులు బతకన్న, గణేష్, మాల నరసన్న, నాగరాజు , పందికొన ఈరన్న విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ బాగ్ ఒప్పందాని నవంబర్ 16 తేదీ లోపు అమలు చేయాలని వారు కోరారు . శ్రీ బాగ్ ఒప్పందాని అమలు చేయకుంటే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపడుతామని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

11 మండలాల్లోని 195 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, నవంబరు 16(నంది పత్రిక):- రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నంద్యాల జిల్లాలోని 11 మండలాల పరిధిలో ఉన్న 195 గ్రామ పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బనగానపల్లి, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల, సంజామల, అవుకు, వెలుగోడు, మహానంది, ఆత్మకూరు, బండి ఆత్మకూరు, పాణ్యం, గడివేముల మండలాల్లోని 195 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న 1,982 వార్డులకు సంబంధించి 2,108 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం



ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబరు 18న నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై, నవంబరు 20తో ముగుస్తుంది. నవంబరు 21న నామినేషన్ల పరిశీలన, 22న అప్పీళ్ల దాఖలు, 23న అప్పీళ్ల పరిష్కారం, 24న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తవుతుంది. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. నవంబరు 29న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. అవసరమైన చోట నవంబరు 30న రీపోలింగ్ నిర్వహిస్తారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు.

'సంజీవని' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలి

రోగుల ఆరోగ్య వివరాలు డిజిటల్ రూపంలో నమోదు చేసి నిరంతర వైద్య పర్యవేక్షణ చేపట్టాలి

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ అందించాలి -జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

నంది పత్రిక కర్నూలు బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సంజీవని' కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్యాధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సంజీవని కార్యక్రమం లక్ష్యాల అమలు, వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర డిజిటల్ ఆరోగ్య సంరక్షణ సమన్వయం, ఆరోగ్య సేవల పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం 'సంజీవని' కార్యక్రమాని ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోగులకు నిరంతర వైద్య సేవలు అందించడం, రిఫరల్ వ్యవస్థను బలోపేతం చేయడం, రోగుల ట్రాకింగ్, వివిధ స్థాయిల ఆరోగ్య కేంద్రాల మధ్య సమన్వయం, సకాలంలో ఫాలోఅప్ సేవలను మెరుగుపరచడమే ప్రధాన లక్ష్యమన్నారు. 'సంజీవని' కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, ఇందులో భాగంగా వైద్య అధికారులు, వైద్య సిబ్బందికి సామర్థ్య పెంపు, శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు.కర్నూలు జిల్లా ఆస్పరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభమైన ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంజీవని మిత్రలను నియమించి, వారికి విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించాలన్నారు. పేషెంట్ కేర్ కోఆర్డినేటర్ పోస్టులను సంజీవని మిత్రలుగా పునర్నిర్వచిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు, ఇతర ఆరోగ్య సిబ్బందికి అవసరమైన శిక్షణను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. ప్రతి రోగికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కల్పించడం సంజీవని కార్యక్రమంలో కీలకమైన అంశమని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 99.3 శాతం మేర ఎబీ రిజిస్ట్రేషన్, ఆధీనా ఐడీ జనరేషన్ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన లక్ష్యాన్ని కూడా పూర్తి చేసి 100 శాతం సాధించాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. రోగికి సంబంధించిన గత వైద్య చరిత్ర, పరీక్షల నివేదికలు, తీసుకున్న చికిత్సలు, మందుల వివరాలు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డిజిటల్ రూపంలో భద్రపరచడం ద్వారా అవసరమైనప్పుడు ఏ వైద్య కేంద్రంలోనైనా ఆ వివరాలను సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. రోగి ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి వైద్య పరీక్షలు, ల్యాబ్ నివేదికలు, వైద్యుల సూచనలు, మందుల వినియోగం వరకు ప్రతి దశను డిజిటల్ విధానంలో నమోదు చేయాలన్నారు. వైద్య సేవలు పొందిన అనంతరం కూడా ఫోన్ కాల్స్ ద్వారా రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ నిరంతర ఫాలోఅప్ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో ఇంటింటి సందర్శనలు నిర్వహించి ప్రజల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అధిక రక్తపోటు, మధుమేహం, తీవ్రమైన రక్తహీనత, కవల గర్భధారణ వంటి హైరిస్క్ గర్భిణులను ప్రత్యేకంగా గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గర్భిణుల ఆరోగ్య పరిస్థితి, ఆహారపు అలవాట్లు, శిశువు కదలికలు తదితర అంశాలపై క్రమం తప్పకుండా ఆరా తీస్తూ అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక, ద్వితీయ, తృతీయ స్థాయి వైద్య సేవల మధ్య సమన్వయం బలోపేతం చేయాలన్నారు. సాధారణ వ్యాధులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే వైద్యం అందించి, సంక్లిష్టమైన కేసులను అవసరాన్ని బట్టి ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు తక్షణ వైద్య సేవలు అందేలా రిఫరల్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.టెలిమెడిసిన్, ఇ-సంజీవని వంటి డిజిటల్ వైద్య సేవల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా నిపుణులైన వైద్యుల సలహాలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. దీనివల్ల రోగులకు ప్రయాణ సమయం, ఖర్చులు తగ్గడంతో పాటు అవసరమైన వైద్య సలహాలు సకాలంలో పొందే అవకాశం ఉంటుందన్నారు. డిజిటల్ వైద్య సేవల అమలులో రోగుల వ్యక్తిగత సమాచార గోప్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, సాంకేతిక సమస్యలు, సిబ్బంది కొరత వంటి అంశాలను గుర్తించి పరిష్కరించాలన్నారు.

సంజీవని కార్యక్రమం సమర్థవంతమైన అమలుకు జిల్లా స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి, వివిధ వైద్య విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించాలని కలెక్టర్ తెలిపారు. సంజీవని కార్యక్రమం ద్వారా ప్రజలకు సమగ్ర, నాణ్యమైన, నిరంతర వైద్య సేవలు అందించడమే లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డి ఎమ్ హెచ్ ఓ డా.కామేశ్వర ప్రసాద్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డా.భాస్కర్,డి సి హెచ్ ఎస్ డా.జాఫ్రుల్లా, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, రాష్ట్రీయ స్వాస్థ్య కో ఆర్డినేటర్ హేమలత, జిల్లా ఇంప్లిమెంటేషన్ స్పెషలిస్ట్ అష్ఫాక్, పూజిత, ఇతర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికలు - 2026 రెండవ విడత ఎన్నికల షెడ్యూల్ విడుదల..

నంది పత్రిక కర్నూలు బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికలు - 2026 రెండవ విడత ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసిందని, కర్నూలు జిల్లాలో రెండవ విడతలో 9 మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వివరాలు: - నవంబర్ 18--20: నామినేషన్ల స్వీకరణ. - నవంబర్ 21: ఉదయం 8 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన. - నవంబర్ 22: సాయంత్రం 5 గంటల వరకు తిరస్కరించిన నామినేషన్లపై అప్పీళ్లకు అవకాశం. - నవంబర్ 23: అప్పీళ్ల పరిష్కారం. - నవంబర్ 24: మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం. - నవంబర్ 24: మధ్యాహ్నం 3 గంటల అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటన.- నవంబర్ 29: ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్. - నవంబర్ 29: మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటనతో పాటు ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహణ. - నవంబర్ 30: అవసరమైన ప్రాంతాల్లో రీపోలింగ్, అనంతరం ఫలితాల ప్రకటన. కర్నూలు జిల్లాలో రెండవ విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే మండలాల వివరాలు : కర్నూలు జిల్లాలో రెండవ విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మొత్తం 9 మండలాల్లో జరగనున్నాయని, ఆదోని రెవెన్యూ డివిజన్ పరిధిలోని కోసిగి, కౌతాళం, మంత్రాలయం, పెద్దకడబూరు, గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు మండలాలు, కర్నూలు రెవెన్యూ డివిజన్ లోని కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు.



తండ్రి ఆశయ సాధన కోసం రాజకీయ అరంగేట్రం

నాగలకుంట్ల(సంచర్ల) సర్పంచ్ అభ్యర్థిగా ముత్యాల లక్ష్మీదేవి నామినేషన్



పోరుమామిళ్ల, నవంబర్ 16 (నంది పత్రిక):తండ్రి ఆశయాలను నెరవేర్చడంతో పాటు గ్రామ అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ముత్యాల లక్ష్మీదేవి సోమవారం నాగలకుంట్ల (సంచర్ల) గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా నాలుగు గ్రామాలకు చెందిన ప్రజలు, యువత, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో నామినేషన్ కార్యక్రమం సందడిగా సాగింది. కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణుల సమక్షంలో ఆమె నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు.తన తండ్రి అంబవరం వెంకటరెడ్డి ఆశయాలను నెరవేర్చాలనే సంకల్పంతో, భర్త ముత్యాల భాస్కర్ రెడ్డి ప్రోత్సాహంతో ప్రజాసేవకు సిద్ధమైనట్లు లక్ష్మీదేవి తెలిపారు. అన్న డాక్టర్ అంబవరం కొండారెడ్డి, బావ ముత్యాల మాబురెడ్డి, తమ్ముడు జనార్దన్ రెడ్డి ఎన్నికల ప్రయాణంలో అండగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశీస్సులు, సహకారంతో సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, వీధి దీపాల ఏర్పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటం తన ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన ధ్యేయమని, నాగలకుంట్ల (సంచర్ల) గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ముత్యాల లక్ష్మీదేవి వెల్లడించారు.

జనగణనలో ఖచ్చితత్వం, విశ్వసనీయత అత్యంత కీలకం

-జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు

కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 16 నంది పత్రిక:



జనగణన ద్వారా సేకరించే సమాచారం ఖచ్చితంగా, విశ్వసనీయంగా ఉండటం అత్యంత ముఖ్యమని, దేశ భవిష్యత్తు ప్రణాళికలకు జనగణన గణాంకాలే పునాది అని జిల్లా రెవెన్యూ అధికారి కె. మల్లికార్జునుడు పేర్కొన్నారు.

సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. రెండవ దశ జనగణన నిర్వహణలో పాల్గొనే ఫీల్డు సిబ్బందికి ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు హాజరై.. పలు సూచనలు జారీచేశారు.

జనగణన--2027 నిర్వహణలో కీలక పాత్ర పోషించే ఫీల్డ్ ట్రైనర్లు ప్రతి అంశంపై పూర్తి అవగాహన పెంచుకుని, బాధ్యతాయుతంగా సిద్ధం కావాలని సూచించారు.

జనగణన ద్వారా సేకరించిన గణాంకాల ఆధారంగానే కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపు, వనరుల పంపిణీ, సంక్షేమ పథకాల రూపకల్పన, భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన వంటి కీలక నిర్ణయాలు తీసుకుంటుందని వివరించారు. భారతదేశంలో నిర్వహిస్తున్న 16వ జనగణన అయిన జనగణన--2027, స్వాతంత్ర్యం అనంతరం నిర్వహిస్తున్న 8వ జనగణన అని తెలిపారు. జనగణన చట్టం--1948 ప్రకారం చేపడుతున్న ఈ కార్యక్రమంలో తొలిసారిగా పూర్తిస్థాయిలో డిజిటల్ విధానాన్ని ప్రవేశపెట్టడంతో పాటు స్వీయ గణన, కుల వివరాల సేకరణ వంటి అంశాలకు ప్రాధాన్యత కల్పించినట్లు పేర్కొన్నారు.

అనంతరం జిల్లా జనగణన ఇన్‌చార్జి మోహన్ రమణ మాట్లాడుతూ, జిల్లాలో జనగణన మొదటి దశలో భాగంగా గృహాల జాబితా తయారీ, గృహ గణన కార్యక్రమాన్ని 2026 మే 1 నుంచి 30వ తేదీ వరకు విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా, మండల స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయం, అంకితభావం అభినందనీయమని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు.

2027 జనవరి నుంచి ప్రారంభం కానున్న రెండో దశ జనాభా గణనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జనాభా గణనకు సంబంధించిన ప్రశ్నావళిలో మొత్తం 40 ప్రశ్నలు ఉన్నాయని, వీటిని భారత ప్రభుత్వం ప్రకటించగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026 ఆగస్టు 19న రాష్ట్ర గెజిట్‌లో ప్రచురించిందని వివరించారు.

ప్రశ్నావళిలో వ్యక్తి పేరు, కుటుంబ పెద్దతో సంబంధం, లింగం, వయస్సు, వైవాహిక స్థితి, మతం, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, కుల వివరాలు, మాతృభాష, అక్షరాస్యత, ఆర్థిక కార్యకలాపాలు, వలసలు, సంతానోత్పత్తి తదితర అంశాలకు సంబంధించిన వివరాలను సేకరిస్తారని తెలిపారు. అలాగే ప్రశ్నావళిలో పొందుపరిచిన ఇతర వివరాలపై కూడా శిక్షణ పొందిన సిబ్బందికి స్పష్టమైన అవగాహన ఉండాలని పేర్కొన్నారు.

ప్రతి ఫీల్డ్ ట్రైనర్ 40 ప్రశ్నల అర్థం, ఉద్దేశం, వాటికి సంబంధించిన సూచనలు, సమాధానాలను నమోదు చేసే విధానంపై పూర్తి పరిజ్ఞానం సంపాదించాలని మోహన్ రమణ సూచించారు. శిక్షణ కార్యక్రమాన్ని సాధారణ కార్యక్రమంగా కాకుండా జనగణన విజయానికి కీలకమైన బాధ్యతగా భావించాలని, చురుకుగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. సమాచార సేకరణ, నమోదు ప్రక్రియలో అందరూ ఒకే విధానాన్ని అనుసరించేలా సిద్ధం కావాలని సూచించారు.ఫీల్డ్ ట్రైనర్లు జిల్లా యంత్రాంగానికి, క్షేత్రస్థాయిలో జనాభా వివరాలు సేకరించే సిబ్బందికి మధ్య వారధిగా ఉంటారని, వారి పరిజ్ఞానం, ఆత్మవిశ్వాసం, అంకితభావం జనాభా గణన నాణ్యతపై నేరుగా ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. శిక్షణలో పొందిన నైపుణ్యాలతో క్షేత్రస్థాయి సిబ్బందికి సమర్థవంతంగా శిక్షణ అందించి జనగణన--2027 విజయవంతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సుప్రేజ్, సి.పి.ఓ. హజరత్తయ్య పాల్గొన్నారు.

సమాజంలో పత్రికల పాత్ర కీలకం

అవినీతి వెలికి తీసేది పత్రికలే

కొత్తపల్లి – నంది పత్రిక : సమాజంలో పత్రికల పాత్ర కీలకమని సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికి తీసేది పత్రికలే అని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల ప్రిన్సిపల్ వాసుదేవ రెడ్డి కరస్పాండెంట్ పురుషోత్తం రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో జాతీయ పత్రికా దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా పాఠశాల విద్యార్థులచే పత్రికల ప్రాధాన్యతను నాటకం రూపంలో చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో పత్రికల పాత్ర కీలకమని సమాజంలో ఉన్న అవినీతి అక్రమాలను వెలికి తీసేది పత్రికలే అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 16 న మన దేశంలో జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు .

1966 నవంబర్ 16న భారతదేశంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పడింది. పత్రికా స్వేచ్ఛను కాపాడటం, పాత్రికేయుల హక్కులను పరిరక్షించడం, పత్రికల్లో నైతిక విలువలను పెంచడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు





అక్షరమే ఆయుధంగా నిజమే ఊపిరిగా, అన్యాయాన్ని ప్రశ్నించే గొంతుకగా, సామాన్యుడి పక్షాన నిలిచే ధైర్యంగా, సమాజాన్ని మేల్కొలుపుతూ పాత్రికేయులు పనిచేస్తారు.

ఒక చిన్న గ్రామంలో జరిగే సమస్య అయినా, ఒక పేద రైతు కష్టమైనా, ఒక విద్యార్థి కల అయినా అది పేపర్ లో వస్తేనే ప్రభుత్వం దృష్టికి వెళ్తుంది. అందుకే పత్రికను ప్రజల గొంతుక అంటారు.

సమాజంలో జరుగుతున్న మంచి చెడు అంశాలను ప్రజలకు చేరవేసేది పత్రికలు అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్యవర్తిగా విలేకరులు ఉంటూ ప్రతి సమాచారాన్ని వార్తల రూపంలో తెలియజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచి పత్రికలు చదవడం విషయాలను తెలుసుకోవడం జరుగుతుంది అన్నారు. సమాజంలో నాలుగవ స్తంభముగా విలేకరులు పిలువబడతారని సూచించారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను నిర్భయంగా నిజాయితీగా ప్రజలకు వివరించేది సాధ్యం అన్నారు. విలేకరులకు ఎలాంటి జీతభత్యాలు లేకుండా నిజాయితీగా నిస్వార్థంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల ఆధ్వర్యంలో పత్రికా విలేకరులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, కృష్ణుడు , నంది పత్రిక విలేకరు వినోద్, విలేకరులు భాస్కర్ గౌడ్, నాగేష్,పెద్ద స్వాములు చెన్నరాయుడు, రామచంద్రుడు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పోలీస్ జాగిలం జానీకి ఘన నివాళి



నంద్యాల క్రైం, , నవంబర్ 16(నంది పత్రిక): నంద్యాల జిల్లా పోలీస్ శాఖకు సుమారు 14 ఏళ్ల పాటు విశిష్ట సేవలందించిన పోలీస్ జాగిలం జానీ మృతి చెందింది. జానీ మృతికి జిల్లా పోలీస్ శాఖ సంతాపం వ్యక్తం చేస్తూ ఘనంగా నివాళు లర్పించింది.లాబ్రడార్ జాతికి చెందిన స్నిఫర్ జాగిలం జానీ, హ్యాండ్లర్ ఏ. స్వాములు ఆధ్వర్యంలో 300కు పైగా వీఐపీ, వీవీఐపీ కార్యక్రమాల్లో భద్రతా విధులు నిర్వహించింది. శ్రీశైలం, మంత్రాలయం, దేవరగట్టు, తిరుపతి తదితర పుణ్యక్షేత్రాల్లో బందోబస్తు విధుల్లో కీలకంగా సేవలందించింది. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సునీల్ షోరాణ్ జానీకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా జానీ అందించిన సేవలను అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ఎస్. ఖాదర్ భాషా, చిన్నికృష్ణ, డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున గుప్తా, ఆర్ఐలు బాబు, సురేష్, ఆర్ఎస్ఐలు కాళీ శ్రీచరణ్, హర్షవర్ధన్ రెడ్డి తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్మశానము లేని గ్రామాలకు 1232 జీవ ప్రకారం స్థలాలు ఇవ్వాలి



జూపాడుబంగ్లా నవంబర్ 16 (నంది పత్రిక) మండలంలోని అనేక గ్రామాలలో స్మశాన వాటికలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని, 12 32 జీవో ప్రకారం స్మశానం లేని ప్రతి గ్రామానికి ఉంటేనే స్థలం కేటాయించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పి. లాజరీస్ తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు పి లాజరస్ మాట్లాడుతూ స్మశానానికి స్థలం లేక చనిపోయిన వారి అంత్యక్రియల కోసం కేసి కెనాల్ కట్టపైన వాగుల్లో చెరువుల గట్ల మీద దహనం చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టిన వాడు గిట్టక తప్పదు. నీ గిట్టిన వాడికి కనీసం ఆరు అడుగుల స్థలము కూడా ఇవ్వలేకపోవడం సిగ్గుచేటు అని ప్రభుత్వం వెంటనే స్పందించి స్మశాన వాటికకు స్థలము కేటాయించి, ప్రహరీ గోడ, నీరు, షెడ్డు వంటి సౌకర్యాలు ఇప్పించాలి అని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న స్మశాన స్థలాలకు రోడ్ల సౌకర్యం, స్మశాన కార్మికులను ప్రభుత్వం గుర్తించి, గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. స్మశాన కార్మికుల పిల్లలకు ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని, కార్మికులకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం డివిజన్ నాయకులు చెరుకు చెర్ల గాబ్రిల్, పిడిఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యులు పి.మర్రి స్వామి, డివిజన్ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి




ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 16 నంది పత్రిక రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని సోమవారం ఆళ్లగడ్డ మండల తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి కి ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్షుడు మున్నా, కార్యదర్శి లతీఫ్ వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ర న్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తామని చెబుతున్నప్పటికీ, బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు కళాశాలల యాజమాన్యాల ఒత్తిడికి గురవుతున్నా రన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, ఫీజుల పేరుతో విద్యార్థులను వేధించే కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దస్తగిరి, సంతోష్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

డబ్ల్యూ.గోవిందిన్నె లో వైసీపీ ని విడి టీడీపీలో చేరికలు

టిడిపిలో చేరిన వారికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ టిడిపి కండువా వేసి పార్టీలకు ఆహ్వానించారు

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 16, నంది పత్రిక దొర్నిపాడు మండలం డబ్ల్యూ. గోవిందిన్నె



గ్రామానికి చెందిన 20 కుటుంబాలు సోమవారం వైసిపి వీడి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన పెద్దబోయిన శివప్రసాద్, బోనాల శంకరయ్య, బోనాల శివరామయ్య, సాంబశివరావు, కర్ణాటి కృష్ణారెడ్డి, గుండుపాపల శంకరయ్య, శివ రాముడు, సాంబశివుడు, పెద్ద జనార్ధన్, ఓర్వకంటి శివయ్య, లక్ష్మయ్య, కొత్త దర్గా ఆలీషా లతో పాటు 20 కుటుంబాలు వారికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకాలో అభివృద్ధి పనులను చూసి, సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేసిన పథకాలకు ఆకర్షితులై పలువురు టిడిపిలోకి రావడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com

సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్ల



చాగలమర్రి నవంబర్ 16 నంది పత్రిక చాగలమర్రి మండలంలో సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్ లను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు సోమవారం స్వీకరించారు. సోమవారం 16వ తేదీ నాటికి ఆన్ లైన్లో అప్డేట్ అయినటువంటి వివరాల ప్రకారం 7 క్లస్టర్లకు గాను 54 మంది సర్పంచి అభ్యర్థులు, 7 క్లస్టర్లకు గాను వార్డు మెంబర్లు 189 మంది నామినేషన్ లు దాఖలు చేసినట్లు ఆర్వోలు, ఏ ఆర్ ఓ లు తెలిపారు. సాయంత్రం 5 గంటల లోపు నామినేషన్ కేంద్రాలకు చేరుకున్న అభ్యర్థులకు అవకాశం ఇస్తూ నామినేషన్ పత్రాలను ఆర్ వో లు తీసుకున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద డి.ఎస్.పి రవికుమార్, ఆదేశాల మేరకు సీఐ లక్ష్మయ్య పర్యవేక్షణలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వృక్షయజ్ఞం ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 16, నంది పత్రిక పవిత్ర కార్తీక మాసం సందర్భంగా సోమవారం ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి వారి ఆలయంలో వృక్ష యజ్ఞం సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వాహకురాలు లావణ్య భక్తులకు మొక్కల పంపిణీ చేశారు. తులసి, ఉసిరి, పారిజాతం, మారేడు(బిల్వ) తదితర దైవిక సంబంధమైన మొక్కలను భక్తులకు ఉచితంగా అందించారు. అనంతరం వృక్ష యజ్ఞం సేవా సమితి అధ్యక్షురాలు లావణ్య మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఇప్పటికే వందల సంఖ్యలో మొక్కల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు, ప్రజలు పర్యావరణానికి మేలు చేసే మొక్కలను విరివిగా నాటాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, డా. శకుంతల, కవిత, జానకి, సుదారాణి తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం పంచాయతీ ఎన్నికల బరిలో జనసేన అభ్యర్థులు
సర్పంచ్, రెండో వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు



కాశినాయన, నవంబర్ 16 (నంది పత్రిక):కడప జిల్లా కాశినాయన మండలం నరసాపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున సర్పంచ్, రెండో వార్డు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.సర్పంచ్ అభ్యర్థిగా ఉల్లి నాగరాజు సతీమణి ఉల్లి రామలక్ష్మమ్మ, రెండో వార్డు అభ్యర్థిగా పసుపులేటి జమలయ్య సతీమణి పసుపులేటి జయలక్ష్మి నామినేషన్లు సమర్పించారు.ఈ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ నాగిరి రమణయ్య, శిలంశెట్టి లక్ష్మయ్య, శెట్టి రామ్ మోహన్ రాయల్ ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, మెరుగైన పాలన లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని, ప్రజల ఆశీస్సులతో జనసేన పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు.

మర్రి పల్లె టిడిపి సర్పంచ్ గా నామినేషన్ వేసిన పత్తి నాగేశ్వరమ్మ



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 16 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు కొనసాగింది. రెండో రోజు మర్రిపల్లె గ్రామ సర్పంచ్ పదవికి టిడిపి అభ్యర్థిగా పత్తి నాగేశ్వరమ్మ నామినేషన్ వేశారు. సోమవారం నాడు ఆళ్లగడ్డ మండలం ఆర్ కృష్ణాపురం గ్రామ కేంద్రంలో మర్రిపల్లె సర్పంచ్ అభ్యర్థిగా పత్తి నాగేశ్వరమ్మ నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పత్తిపాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఆళ్లగడ్డ మండలంలో రెండో రోజు 46 సర్పంచ్ నామినేషన్లు...

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 16 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు కొనసాగింది. రెండో రోజు మొత్తం 46 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్ నూర్జహాన్ తెలిపారు. అలాగే 164 వార్డు సభ్యుల నామినేషన్లు కూడా స్వీకరించినట్లు ఆమె వెల్లడించారు. మండలంలోని అన్ని నామినేషన్ కేంద్రాల్లో ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేసి, ప్రశాంతంగా నామినేషన్ల స్వీకరణ చేపట్టారు. ఆళ్లగడ్డ మండలంలోని గ్రామ పంచాయతీలో నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి రవికుమార్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ రూరల్ సిఐ బివి రమణ పర్యవేక్షణలో రూరల్ ఎస్సై రామ్మోహన్ రెడ్డి గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

అహోబిలం టిడిపి సర్పంచ్ గా నామినేషన్
వేసిన సానే రామాంజనేయులు



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 16 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు కొనసాగింది. రెండో రోజు అహోబిలం గ్రామ సర్పంచ్ పదవికి టిడిపి అభ్యర్థిగా సానే రామాంజనేయులు నామినేషన్ వేశారు. సోమవారం నాడు ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామ కేంద్రంలో అహోబిలం సర్పంచ్ అభ్యర్థిగా సానే రామాంజనేయులు నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గూడూరు సంజీవ రాయుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

చాగి టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా రాము నామినేషన్.

-ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా.

-తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యల పరిష్కారమే లక్ష్యం.

ఆదోని నంది పత్రిక ప్రతినిధి ఆదోని నియోజకవర్గంలోని చాగి గ్రామ టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా రాము సోమవారం కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తల మధ్య అంగరంగ వైభవంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఒక్కసారి సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రధానంగా ఉన్న తాగునీటి సమస్య, సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని జయలక్ష్మి తెలిపారు. ప్రజలకు వివరించారు. సుమారు, రూ.30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, చేపట్టినట్లు తెలిపారు.



అయితే గ్రామంలో ఇంకా అనేక సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందని, ప్రజలు తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి సర్పంచ్‌గా గెలిపిస్తే మిగిలిన సమస్యలను కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని జయలక్ష్మి అవసరమైన మౌలిక వసతులను కల్పించి నెట్టేకల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమన్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు.

"అభివృద్ధి జరగాలంటే మార్పు రావాలి.. మార్పు వస్తేనే మన గ్రామం అభివృద్ధి చెందుతుంది. అందుకే ప్రతి ఒక్కరూ టీడీపీకి ఓటు వేసి నన్ను గెలిపించాలి" అని గ్రామ ప్రజలను కోరారు.

తండ్రి ఆశయ సాధనకు ప్రజల్లోకి ముత్యాల లక్ష్మీదేవి

-నాగలకుంట్ల (సంచర్ల)లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం.. దుష్ప్రచారంపై వివరణలి

పోరుమామిళ్ల, నవంబర్ 16 (నంది పత్రిక):లితండ్రి ఆశయాలను నెరవేర్చడంతో పాటు గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నాగలకుంట్ల (సంచర్ల) గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ముత్యాల లక్ష్మీదేవి సోమవారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను కలుసుకుని తన అభ్యర్థిత్వం, గ్రామ అభివృద్ధి లక్ష్యాలను వివరించారు.నాలుగు గ్రామాలకు చెందిన ప్రజలు, యువత, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా, అభ్యర్థి ముత్యాల లక్ష్మీదేవి గురించి కొంతమంది దండం పెట్టడం లేదంటూ ప్రచారం చేస్తున్నారనే విషయంపై వివరణ కోరగా, కావాలనే కొంతమంది తమపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆమె వర్గీయులు తెలిపారు. ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని, ప్రజలకు వాస్తవాలు తెలుసని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముత్యాల లక్ష్మీదేవి మాట్లాడుతూ తన తండ్రి అంబవరం వెంకటరెడ్డి ఆశయాలను కొనసాగించాలనే సంకల్పంతో, భర్త ముత్యాల భాస్కర్ రెడ్డి ప్రోత్సాహంతో ప్రజాసేవకు ముందుకు వచ్చానని తెలిపారు.



గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం తన ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన ధ్యేయమని ముత్యాల లక్ష్మీదేవి వెల్లడించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండండి --
కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ

కర్నూలు సిటీ నందిపత్రిక ఆంధ్రప్రదేశ్ లో ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పరిగెల మురళీకృష్ణ పిలుపునిచ్చారు.



కోడుమూరు నియోజకవర్గం సి.బెళగల్ మండల కేంద్రం నందు బీజేపీ పార్టీ సి.బెళగల్ మండల అధ్యక్షులు చిన్న సోమన్న ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పరిగెల మురళీకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి పొత్తులో భాగంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల్లో పోటీ చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు చేరువ కావాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

గ్రామాల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆయన నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో బీజేపీ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీభాగ్ ఒప్పందాన్ని అమలు చేసి
రాయలసీమకు న్యాయం చేయాలి

శ్రీబాగ్ ఒప్పందం జరిగిన రోజును నిరసన దినంగా పాటించాలి

పాలకుల నిర్లక్ష్యాన్ని నిలదీసిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, బీసీ సంఘాల నాయకులు

కర్నూలు సిటీ నంది పత్రిక శ్రీ బాగ్ ఒప్పందాన్ని ఒప్పందాన్ని అమలు చేసి రాయలసీమకు న్యాయం చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర బాధ్యులు వి పోతన, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు టి శేషుపని డిమాండ్ చేశారు. సోమవారం కర్నూల్ నగరం పి ఓ డబ్ల్యు కార్యాలయంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో 1937 నవంబర్ 16వ నాటి పెద్ద మనుషులు చేసుకున్న ఒప్పందాన్ని శ్రీ భాగ్ ఒప్పందం రోజును నిరసన దినంగా పాటిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర బాధ్యులు వి పోతన మాట్లాడుతూ శ్రీ బాగ్ ఒప్పందం జరిగి నేటికీ 89 సంవత్సరాలు అవుతుందనీ ఈ ఒప్పందాన్ని అమలు చేయకపోవడంతో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.



స్వతంత్రం వచ్చిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కానీ రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్లో కానీ రాయలసీమకు న్యాయం జరగలేదన్నారు. రాష్ట్రంలో పాలకులుగా ఎక్కువ సంవత్సరాలు పాలించినది రాయలసీమ వాసులే అయినప్పటికీ వారి స్వార్థపు ఆలోచనలతో సీమకు న్యాయం చేయలేకపోయారన్నారు. ముఖ్యమంత్రిగా రెడ్లు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారే పాలకులుగా వచ్చారు దీంతో ఉత్పత్తి చేస్తున్న కులాలపై పెత్తనం చేశారే తప్ప వారి అభివృద్ధికి కృషి చేయలేదని విమర్శించారు. బీసీ సంఘం రాష్ట్ర నాయకులు టి శేషుపని మాట్లాడుతూ రాయలసీమ ముఖ ద్వారం అయిన కర్నూల్ లో తుంగభద్ర నదిపై వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణాలు చేపట్టకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. పెన్నా నదిపై ఎలాంటి తాగు సాగు నీటి ప్రాజెక్టులు నిర్మించకపోవడం బాధాకరమన్నారు శ్రీ బాగ్

ఒప్పందం మేరకు రాజధాని ఒక ప్రాంతంలో ఏర్పాటు చేస్తే మరొక ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటు చేయాలన్న నిబంధనలను పాలకులు పాటించలేదన్నారు.

రాష్ట్ర రాజధానిగా కర్నూలు ఏర్పాటు చేసి కొంతకాలం అనంతరం హైదరాబాదు నగరానికి రాష్ట్ర రాజధాననీ చేశారని తెలిపారు. అక్కడే హైకోర్టును కూడా ఏర్పాటు చేసి శ్రీ భాగ్ ఒప్పందానికి తూట్లు పొడిచారు అని విమర్శించారు. శ్రీ బాగ్ ఒప్పందాన్ని అమలు చేసి రాయలసీమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు బివిజి వీరన్న మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ అడుగడుగునా ప్రశ్నిస్తుంటామని తెలిపారు రాయలసీమకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు అన్నారు. కార్యక్రమంలో నాయకులు గజ్జల ప్రభాకర్ బి వి జి సాములు వడ్డే రామాంజి పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్ పదవి యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలి

-టిడిపి జోన్ -5 కోఆర్డినేటర్, రాష్ట్ర కనీస వేతన సలహా బోర్డు చైర్మన్ పి శ్రీనివాసులు రెడ్డి కి వినతి

కర్నూలు సిటీ నంది పత్రిక కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పదవి యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలని యాదవ సంఘం నాయకుడు డిమాండ్ చేశారు. టిడిపి జోన్ ఫైవ్ కోఆర్డినేటర్ రాష్ట్ర కనీస వేదన సలహా బోర్డు చైర్మన్ రెడ్డికి యాదవ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ స్థానిక జడ్పిటిసి ఎన్నికల్లో తుగ్గలి నుంచి జెడ్పిటిసి గా మిద్దె గీతా కుమారి (శానిపోయిన గీత కుమారి భర్త మిద్దె వెంకటేశ్వర్లు యాదవ్) ఎన్నికయ్యారు. మిద్దె వెంకటేశ్వర్లు పార్టీకి విశేష సేవలను అందించారని, గ్రామ గ్రామాన తీసుకువెళ్లి పార్టీ కార్యకర్తల అండదండలతో ఈ విజయం వరించింది అన్నారు.



ఉన్నత విద్యావంతురాలైన మిద్దె గీత కుమారి (డిఇడి) పార్టీ పరంగా జిల్లా పరిషత్ చైర్మన్ గా అవకాశం కల్పిస్తే యాదవ సామాజిక వర్గానికి గతంలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నామినేటెడ్ పదవులల్లో ప్రజాదరణ పొందిన ప్రజాప్రతినిధులకు నాయకులకు ప్రాధాన్యత కల్పించలేదు అని వివరించారు.ఈ అవకాశం మిద్దె గీత కుమారి యాదవ్ కు కల్పిస్తే యాదవ సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని మీ దృష్టికి తీసుకొస్తున్నాం అని చెప్పారు. అఖిల భారత యాదవ మహాసభ రాయలసీమ కన్వీనర్ టి శేషు పని యాదవ్, జిల్లా అధ్యక్షులు సింధు నాగేశ్వరరావు యాదవ్, యాదవ యువ నాయకులు రమేష్ యాదవ్, టిడిపి నగర కార్యదర్శి నాగరాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

అంధుల పాఠశాలకు రూ.9 లక్షల విలువైన బియ్యం పంపిణీ

-తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆరేళ్లుగా అనాథాశ్రమాలకు బియ్యం వితరణ చేస్తున్న రాజారెడ్డి

బనగానపల్లె, నవంబర్ 16నందిపత్రిక:హైదరాబాద్‌లోని దేవనార్ అంధుల ఉచిత పాఠశాలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి రూ.9 లక్షల విలువైన 200 ప్యాకెట్ల నంద్యాల సోనా మసూరి పాత బియ్యాన్ని అందజేసి అంధ విద్యార్థులకు అండగా నిలిచారు. సోమవారం లారీ ద్వారా ఈ బియ్యాన్ని పాఠశాలకు పంపించారు.తన తల్లిదండ్రులైన కీ.శే. బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం గత ఐదేళ్లుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ అనాథాశ్రమాలకు బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేస్తూన్నట్లు బీసీ రాజారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఆరో సంవత్సరం కూడా తన సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, హైదరాబాద్‌లో ప్రముఖ నేత్ర వైద్యులు పద్మశ్రీ డాక్టర్ ఏ. సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవనార్ అంధుల ఉచిత పాఠశాలకు 200 ప్యాకెట్ల బియ్యాన్ని పంపించినట్లు పేర్కొన్నారు. ఈ



సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ సుమారు 33 ఏళ్ల క్రితం పద్మశ్రీ డాక్టర్ ఏ. సాయిబాబా గౌడ్ దేవనార్ అంధుల ఉచిత పాఠశాలను స్థాపించారని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన అంధ విద్యార్థులను చేరదీసి ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు ఉచిత విద్యను అందించడం అభినందనీయమన్నారు.

ప్రస్తుతం ఈ పాఠశాలలో సుమారు 500 మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వారికి సైన్స్ లేబొరేటరీ, కంప్యూటర్ విద్యతో పాటు కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఈ పాఠశాలలో చదువుకున్న 87 మంది అంధులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తుండడం ఎంతో గర్వకారణమన్నారు.

తాను స్వయంగా పాఠశాలను సందర్శించిన అనంతరం అక్కడి విద్యార్థులకు తన వంతుగా సహాయం చేయాలనే సదుద్దేశంతో గత సంవత్సరం కూడా 10 టన్నుల పాత బియ్యాన్ని అందజేసినట్లు గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది మరోసారి 200 ప్యాకెట్ల నంద్యాల సోనా మసూరి పాత బియ్యాన్ని పంపించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీసీ కుటుంబ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కండి -- కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ

కర్నూలు సిటీ నందిపత్రిక ఆంధ్రప్రదేశ్ లో త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పరిగెల మురళీకృష్ణ పిలుపునిచ్చారు.



కోడుమూరు నియోజకవర్గ కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బీజేపీ పార్టీ కోడుమూరు మండల అధ్యక్షులు బోయ వీరేంద్ర ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పరిగెల మురళీకృష్ణ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి పొత్తులో భాగంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల్లో పోటీ చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు చేరువ కావాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

గ్రామాల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆయన నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళీ నాయుడు , ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్ మరియు కోడుమూరు మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్తీక శోభతో విరాజిల్లిన శివ,వైష్ణవాలయాలు..


☛మొదటి సోమవారం సందర్భంగా మహానందికి పోటెత్తిన భక్తులు...

☛రుద్రగుండం,చిన్న కోనేరులలో భక్తుల పుణ్యస్నానాలు..

☛స్వామివారికి సామూహిక, రుద్రాభిషేకాలు,కేదారేశ్వర నోములు...

☛దీపారాధనలతో ఆధ్యాత్మిక శోభతో అలరాలిన ఆలయాలు...







మహానంది,నవంబర్ 16 (నంది పత్రిక) :- కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది.తెల్లవారుజాము నుంచే వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు మహానందికి తరలిరావడంతో ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి.భక్తులు ముందుగా ఆలయ ప్రాంగణంలోని కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకార్చన పూజలు నిర్వహించుకున్నారు. కార్తీక సోమవారం విశిష్టతను పురస్కరించుకుని మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో నాగుల కట్ట, నంది స్తూపం మరియు ఆలయ ప్రాంగణాల్లో భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.అలాగే పలువురు భక్తులు సామూహిక రుద్రాభిషేకాలు, కేదారేశ్వర నోములు భక్తిప్రపత్తులతో నోచుకున్నారు.క్షేత్రానికి తరలివచ్చిన వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానం అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.క్యూలైన్లలో భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించారు.రద్దీ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది పోలీసులు ఆలయ పరిసరాల్లో పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.మరియు మహానంది పుణ్యక్షేత్రంతో పాటు మండలం లోని అన్ని గ్రామాల్లో కొలువైన శివాలయాలు, వైష్ణవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణాల్లో భక్తిశ్రద్ధలతో భక్తులు, మహిళలు కార్తీకదీపాలు వెలిగించారు.

జి జంబులదిన్నె సర్పంచ్ గా నామినేషన్ వేసిన గజ్జల కళావతి



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 16 నంది పత్రికఆళ్లగడ్డ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు కొనసాగింది. రెండో రోజు జి.జంబులదిన్నె. గ్రామ సర్పంచ్ పదవికి వైసిపి అభ్యర్థిగా గజ్జల కళావతి నామినేషన్ వేశారు. సోమవారం నాడు ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లె గ్రామ కేంద్రంలో జి జంబలదిన్నె సర్పంచ్ అభ్యర్థిగా గజ్జల కళావతి నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు సర్పంచ్ అభ్యర్థి గజ్జల కళావతి ఆళ్లగడ్డ మాజీ ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి సతీమణి.

రెండు రోజుల్లో 2,846 నామినేషన్లు దాఖలు



కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 16: నంది పత్రిక జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. జిల్లాలోని 13 మండలాల పరిధిలో రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 1,011, వార్డు సభ్యుల స్థానాలకు 1,835 కలిపి మొత్తం 2,846 నామినేషన్లు దాఖలైనట్లు వెల్లడించారు. రెండో రోజైన నవంబర్ 16న ఒక్కరోజే 2,280 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు. ఈ నెల 17వ తేదీన కూడా నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని, పోటీ చేయాలనుకునే అభ్యర్థులు నిర్భయంగా నామినేషన్లు దాఖలు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల కేంద్రాల వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు, ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

తుంగభద్ర నది పునరుజ్జీవనానికి ప్రతిపాదనలు

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు నగరంలోని తుంగభద్ర నది ఒడ్డున సంకల్ బాగ్ ప్రాంతంలో కొంత మేర నది పరిసరాలను అభివృద్ధి చేసి, పునరుజ్జీవనం చేసేందుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. సోమవారం స్థానిక వెంకటరమణ కాలనీలోని



నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (ఏపీయూఐఏఎంఎల్) సంస్థ రూపొందించిన ప్రాజెక్టు ప్రతిపాదనలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ జాతీయ పట్టణ వ్యవహారాల సంస్థ (ఎన్ఐయూఏ), జాతీయ స్వచ్ఛ గంగా మిషన్ (ఎన్ఎంసీజీ) సంయుక్తంగా నదీ నగరాల కూటమి (ఆర్‌సీఏ) ఆధ్వర్యంలో పట్టణ నదుల పునరుజ్జీవనానికి ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా కర్నూలు నగరంలోని తుంగభద్ర నది ఒడ్డున సంకల్ బాగ్ ప్రాంతంలో కొంత మేర అభివృద్ధి పనులు చేపట్టేందుకు సుమారు రూ.10 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. నది పరిసరాల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, డీఈఈ పవన్ కుమార్ రెడ్డి, ఏపీయూఐఏఎంఎల్ సంస్థ ప్రతినిధి సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో ప్రతి సోమవారం జలహారతుల కార్యక్రమం : ఈవో శ్రీనివాస్ రెడ్డి



మహానంది నవంబర్ 16 (నంది పత్రిక):- కార్తీక మొదటి సోమవారం, కోటి సోమవారం సందర్భంగా మహానంది క్షేత్రానికి వేలాది మంది భక్తులు తరలివచ్చినట్లు ఈవో శ్రీనివాస్ రెడ్డి, వేదపండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి దర్శించుకొని అభిషేకార్చన పూజలు నిర్వహించుకున్నారన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రుద్రాభిషేకాలు,కేదారేశ్వర నోములు నోచుకున్నట్లు తెలిపారు.కార్తీక మాసంలో ప్రతి సోమవారం జలహారతి కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.మిగతా సోమవారాల్లో కూడా భక్తులు తరలివచ్చి జల హారతి వేడుకను వీక్షించాలని కోరారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి : దేవస్థానం చైర్మన్



మహానంది నవంబర్ 16 (నంది పత్రిక):- పవిత్ర కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని మహానంది క్షేత్రానికి భారీగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని మహానంది దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆలయ అధికారులను ఆదేశించారు.కార్తీక సోమవారం ఆలయ ప్రాంగణంలో కల్పించిన సౌకర్యాలు, దర్శన ఏర్పాట్లపై భక్తులను అడిగి ఆరా తీశారు. భక్తుల భద్రత, పారిశుధ్యం విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు.

మహానంది క్షేత్రంలో కన్నుల పండువగా జల హారతులు

-శివనామస్మరణతో మార్మోగిన మహాక్షేత్రం.. -భక్తిశ్రద్ధలతో దశవిధ హారతులు

మహానంది నవంబర్ 16 (నంది పత్రిక):- ప్రముఖ శైవ క్షేత్రమైన మహానందిలో జల హారతుల కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు, అర్చకులు ఈ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు.వేడుకల్లో భాగంగా వేదపండితులు,అర్చకులు ముందుగా గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో పసుపు, కుంకుమ, చీరె-సారెలను సమర్పించారు.అనంతరం ఆలయ కోనేటి వద్ద వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ దశ విధ హారతులను కన్నుల పండువగా ఇచ్చారు.ఈ అపురూప ఆధ్యాత్మిక వేడుకను వీక్షించేందుకు స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో





తరలివచ్చారు. జల హారతుల దర్శనంతో ఆలయ ప్రాంగణమంతా 'హర హర మహాదేవ' అంటూ శివనామస్మరణతో మార్మోగింది.

నెట్టేకల్ కూటమి సర్పంచ్ అభ్యర్థిగా గొల్ల లక్ష్మి నామినేషన్

-ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాంలి

ఆదోని నంది పత్రిక పరిధి ఆదోని మండల పరిధిలోని నెట్టకల్ గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మి కూటమి అభ్యర్థిగా నామినేషన్ సోమవారం దాఖలు చేసింది .సర్పంచ్ అభ్యర్థి గొల్ల లక్ష్మి మాట్లాడుతూ మా గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలంటే నన్ను సర్పంచ్ గా గెలిపించాలని ఆమె కోరారు గ్రామం అభివృద్ధి చెందాలంటే మార్పు రావాలి మీ ఓటు ద్వారానే గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు అందుకోసం ప్రతి ఒక్కరు మీ ఓటు వేసి వేయించి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు మా గ్రామంలో అనేక సమస్యలు డ్రైనేజీ సిసి రోడ్లు వీధి దీపాలు ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని వాటిని నన్ను గెలిపిస్తే దశలవారీగా పరిష్కరిస్తానని ఆమె అన్నారు



ఆమె వెంట గ్రామానికి చెందిన బలిజ ఈరన్న, హనుమాన్ సింగ్ రవీంద్ర సింగ్, జయరాం సింగ్, లక్ష్మిరెడ్డి, మహానంద రెడ్డి, నాగిరెడ్డి, మహేష్ యాదవ్ పాల్గొన్నారు

గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 16 నంది పత్రిక సోమవారం అచంట మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో చేపడుతున్న ఏర్పాట్లను, ప్రక్రియను పరిశీలించి ఎన్నికల నిబంధనలను పాటిస్తూ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల స్వీకరణ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

విజ్ఞానం పెరగాలంటే పుస్తక పఠనం చాలా అవసరం

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 16 నంది పత్రిక డాక్టర్ బి వి రాజు 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం భీమవరం వన్‌టౌన్‌లోని డా. బి.వి. రాజు పార్కు సమీపంలో ఉన్న ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో 'గ్రంథాలయ వైతాళికులకు జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ ఘనంగా నివాళి అర్పించారు. డిజిటల్ యుగంలో గ్రంథాలయాల ఆధునీకరణ, యువతలో పఠనాసక్తి పెంపు' అనే అంశాలపై నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా



జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ రంగ వైతాళికులు డా. ఎస్.ఆర్. రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ సంవత్సరం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నేర్చుకోవడానికి చదవండి నాయకత్వం వహించడానికి నేర్చుకోండి అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. మనకు విజ్ఞానం పెరగాలంటే పుస్తక పఠనం ఎంతో అవసరమని, పుస్తకాల ద్వారా ప్రపంచ జ్ఞానాన్ని సంపాదించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మహనీయుల జీవిత చరిత్రలను చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తాను 5, 6వ తరగతులలో ఉన్నప్పుడు భారత మాజీ రాష్ట్రపతి డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం రచించిన 'వింగ్స్ ఆఫ్ ఫైర్' పుస్తకాన్ని చదివానని, ఆ పుస్తకం ద్వారా లక్ష్యాలను ఎలా నిర్దేశించుకోవాలి, జీవితంలో ఉన్నత స్థాయికి ఎలా ఎదగాలి అనే విషయాలను తెలుసుకోవచ్చని ఆమె వివరించారు. విద్యార్థులు తమ పాఠశాలల్లోని గ్రంథాలయాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా లైబ్రరీ అసోసియేషన్ ద్వారా గ్రామగ్రామాన గ్రంథాలయాల స్థాపనకు విజయవాడ కేంద్రంగా ఆనాటి గ్రంథాలయ ప్రముఖులు చేసిన కృషి ఎంతో గొప్పదని గుర్తుచేశారు. విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదివి, పఠన అలవాటును పెంపొందించుకోవాలని, తద్వారా అపారమైన విజ్ఞాన సంపదను ఆర్జించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త చెరుకువాడ వెంకటరామయ్య, విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి (. డీఈవో) ఇందుకూరి ప్రసాదరాజు మాట్లాడుతూ, పుస్తక పఠనం ప్రాముఖ్యత, గ్రంథాలయాల విలువలను వివరించారు.
ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సంయుక్త కార్యదర్శి అల్లు శ్రీనివాస్, కమిటీ సభ్యులు గ్రంధి కుమార వెంకటేశ్వర వరప్రసాద్, మహమ్మద్ సరోజిని, రామ నాగేశ్వరరావు, గ్రంథాలయ అధికారి ఎస్. వెంకటేశ్వరరావు, సిబ్బంది సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే హక్కు కూటమికే ఉంది

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

కోవెలకుంట్ల నవంబర్ 16నందిపత్రిక జరగనున్న



పంచాయతీ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే హక్కు ఎన్ డి ఏ కూటమి పార్టీలకే ఉందని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కోవెలకుంట్లలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సంజామల మండలం కూటమి పార్టీ నేతలతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నద్ధ పై వారికీ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పాలన సాగించడంతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, సమర్థులైన అభ్యర్థుల ఎంపిక, కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం తదితర అంశాలపై నాయకులతో చర్చించారు. ఎన్నికల కార్యాచరణను ముందుగానే ప్రణాళికాబద్ధంగా రూపొందించుకుని, నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో చోటుచేసుకున్న అరాచకాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదని మంత్రి పేర్కొన్నారు. గత పాలనకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు.రానున్న పంచాయతీ ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళ్లాలని మంత్రి సూచించారు. కూటమి పార్టీల నాయకుల మధ్య పరస్పర సహకారం, సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

2026-27 లో రబీ సీజన్

కు జిల్లాలో వరి పంట సాగుకు నూరుశాతం నీటి సరఫరా.

● శివారు ప్రాంతాల చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా ప్రత్యేక చర్యలు ● రబీ సాగుకు రైతులు ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలి -- నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలి. ● జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 16



పశ్చిమ గోదావరి జిల్లాలో రబీ 2026-27 సీజన్‌కు సంబంధించి నీటి లభ్యతను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వశిష్ఠ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. రబీ సాగు ప్రణాళిక, నీటి లభ్యత, కాలువల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, తుఫాను నష్టాల పునరుద్ధరణ తదితర అంశాలపై సమీక్షించారు.
ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఇ ఈ గోపాల్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ సభ్యులు, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖ అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ సీజన్‌లో జిల్లాలో రైతులకు సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.
చివరి ఆయకట్టు భూములకు సైతం సక్రమంగా సాగునీరు అందేలా వారాబందీ విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. రబీ సీజన్‌లో అందుబాటులో ఉన్న నీటిని ప్రతి ఎకరానికి సమర్థవంతంగా అందించేందుకు నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులు కూడా నీటి వృథాను నివారిస్తూ, సాగునీటి వినియోగంలో పొదుపు పాటించాలని కోరారు. తీర ప్రాంతాల్లో ఉప్పునీటి చొరబాటును అరికట్టేందుకు క్రాస్ బండ్ల ఏర్పాటు.

రబీ సాగుకు డిసెంబర్ 1 నుంచి నీటి సరఫరా ప్రణాళిక.

రబీ పంట కాలం 2026 డిసెంబర్ 1వ తేదీ నుంచి 2027 మార్చి 31వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.
డిసెంబర్ 31వ తేదీ నాటికి విత్తనాలు వేయడం, నార్లు నాటే ప్రక్రియను పూర్తి చేసే విధంగా ప్రణాళిక రూపొందించా లన్నారు. జనవరి 2027 చివరి వారం నుంచి వారాబందీ విధానాన్ని అమలు చేయటం జరుగుతుందన్నారు.
ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఎండ తీవ్రత పెరిగి నీటి అవసరం అధికమయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, రైతులు ముందస్తుగా సాగు పనులు చేపట్టేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. నవంబర్ మాసంలోనే అనుకూలమైన ప్రాంతాల్లో ముందస్తు విత్తనాలు, నాట్లు చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు.
పశ్చిమ గోదావరి జిల్లాలో 2,28,000 ఎకరాల వరి ఆయకట్టు భూములు వున్నాయని, 2026-27 రబీ సీజన్ లో వరి సాగుకు నూరుశాతం నీటిని సరఫరా చేయటం జరుగుతుందన్నారు. వీటితోపాటు ఉద్యానవన పంటలకు కూడా సాగునీరు అందిస్తామని తెలిపారు.

చివరి ఆయకట్టు భూములకు నీరందించేందుకు ప్రత్యేక చర్యలు

సాగునీటి సరఫరాలో చివరి ఆయకట్టు భూములకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారాబందీ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. కాలువల వారీగా నీటి సరఫరా షెడ్యూల్‌ను రూపొందించి, ప్రతి ప్రాంతానికి నిర్ణీత సమయంలో నీరు అందేలా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.
తీర ప్రాంతాల్లో సముద్రపు ఉప్పునీరు కాలువలు, డ్రైనేజీల్లోకి చొరబడకుండా అవసరమైన ప్రాంతాల్లో క్రాస్ బండ్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా కాలువలు, డ్రైనేజీల్లో పూడిక, గుర్రపుడెక్క, కలుపు మొక్కలను తొలగించే పనులను నిరంతరం చేపట్టాలని ఆదేశించారు.
జిల్లాలో నీటిపారుదల వ్యవస్థల నిర్వహణ, మరమ్మతులు, ఆధునీకరణ పనుల పురోగతిని సమావేశంలో సమీక్షించారు.
ఎర్రకాలువ ఆధునీకరణ పనులపై సమీక్ష
ఎర్రకాలువ ఆధునీకరణ పనులను ఐదు రీచ్‌లుగా విభజించి చేపట్టినట్లు సమావేశంలో వివరించారు.
డ్రైనేజీ వ్యవస్థ పటిష్టతకు చర్యలు
జిల్లాలో వ్యవసాయ భూములకు ముంపు సమస్యలు తలెత్తకుండా, వర్షపు నీరు, వరద నీరు సక్రమంగా బయటకు వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. జిల్లాలో 21 మేజర్ డ్రైనేజీలు, 59 మీడియం డ్రైనేజీలు, 579 మైనర్ డ్రైనేజీలు ఉన్నట్లు అధికారులు వివరించారు. వీటిలో నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే కలుపు మొక్కలు, గుర్రపుడెక్క తొలగింపు పనులను చేపడుతున్నట్లు తెలిపారు.

నీటి వృథాను అరికట్టి సమర్థవంతంగా వినియోగించుకోవాలి.

రబీ సాగు కాలంలో నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని తెలిపారు. సాగునీటి సరఫరాలో చివరి ఆయకట్టు వరకు సమాన ప్రాధాన్యత కల్పిస్తూ, కాలువలు, డ్రైనేజీల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. రైతులకు ముందస్తుగా సాగు ప్రణాళికపై అవగాహన కల్పించి, పంటల ఎంపిక నుంచి నీటి సరఫరా వరకు సమన్వయంతో వ్యవహరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.
సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఇఇ యు. రమేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సునీత, డ్రైనేజీ ఇఇ, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల డీఈలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనగణన రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 16 నంది పత్రిక



క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమర్థవంతమైన శిక్షణ అందించాలి
జనగణన--2027 రెండో విడతకు సంబంధించి ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నవంబరు 16 నుంచి 18వ తేదీ వరకు, అలాగే నవంబరు 19 నుంచి 21వ తేదీ వరకు రెండు బ్యాచ్‌లుగా నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ తెలిపారు.
సోమవారం భీమవరం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన జనగణన రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనగణన విధివిధానాలపై ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ అందించేందుకు కేంద్రం నుంచి జనగణన జాయింట్ డైరెక్టర్లు జగన్నాథ్ మాజీ, మోహిత్ పాల్గొన్నారని తెలిపారు. శిక్షణలో భాగంగా జనగణన ప్రక్రియ, సమాచార సేకరణ విధానం, పాటించాల్సిన నిబంధనలు తదితర అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.
శిక్షణ పొందిన ఫీల్డ్ ట్రైనర్లు తమకు కేటాయించిన మండలాలు, మున్సిపాలిటీలకు వెళ్లి అక్కడ పనిచేసే ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమర్థవంతమైన శిక్షణ అందించాలని ఆదేశించారు. జనగణనలో ప్రతి ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం తదితర అంశాలను ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితంగా నమోదు చేసేలా ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు అవగాహన కల్పించాలన్నారు.
ఫీల్డ్ ట్రైనర్లు ముందుగా శిక్షణలోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకుని, క్షేత్రస్థాయిలో సిబ్బందికి సందేహాలు లేకుండా వివరించాలని సూచించారు. మండల, మున్సిపాలిటీ స్థాయిల్లో శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారానే జనగణన వివరాలను ఖచ్చితంగా సేకరించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ ద్వామా పిడి డా. కె సి హెచ్ అప్పారావు, డి వై ఎస్ ఓ టి. సోమరాజు, కో ఆర్డినేషన్ సెక్షన్, సూపరింటెండెంట్
హెచ్ ఎన్ సి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.,ఫీల్డ్ ట్రైనర్స్ పాల్గొన్నారు.